# MEHERABAD

## GENERAL INFORMATION

**For Hostel C&D Reservations, Contact**
For reservation and confirmation. please write 30 days in advance.
Jal Dastoor, Hostel C&D Reservations, C/o Avatar Meher Baba Trust,Post Bag No.31, King's road, Ahmednagar- 414001, Maharashtra
**Arrival Hostel C&D Timings : 6AM to 7 PM**
**Meher piligrim Retreat:**
**Visiting hrs:** 10 AM to 1 PM, 4 PM to 6 Pm, Phone No.2548211
**Meher baba's tomb shrine:** Open all year round.
**Dhuni :** 12th of every month at sunset, year round
**Meherazad Open :** July to Feb on Tuesday, Thursday and Sunday mornings only.
**For Autos from MPC:**
**Ravi:** 9922193914Travel & Service Agents : (For all types of AC-Non AC cars)]Prashnat Travels & Services, At post Arangaon (Meherabad)
Tal.Dist.Ahmednagar, Contact No. 9225327255, 9270151576
Email: prashant.kalhapure@yahoo.com
For MPR reservations, Contact:
Piligrim Reservations, Avatar Meher baba Trust, King's Road, Post Bag 31, Ahmednagar -Maharastra 414001, Email: pimco@ambppct.org, Phone 0241-2548733
Please include the following information in your request for each **person coming.** Open daily on the Hill, Meher baba's tomb (Samadhi): Open for Darshan : 6.30 AM to 8.00 PM, prayers and Arti: 7.00 AM & 7.00 PM, Samadhi cleaning: 6.00 AM

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 7 సంచిక:9 హైదరాబాద్ నవంబర్ 2008 పేజీలు: 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ. 100/-



# 40వ అమరతిథి

అవతార్ మెహెర్‌బాబా సమాధి దర్శన వార్షికోత్సవం– 40వ అమరతిథి 2009 జనవరి 30 ఉదయం 8 గం।। నుండి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12 గం।। వరకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్, అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్, అహ్మద్‌నగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మూడ్రోజులలో ఎగువ మెహెరాబాద్‌లో విశేషరీతిలో ప్రేమిక సమ్మేళనం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.

ప్రియతమ మెహెర్‌బాబా దర్శనం కోసం బాబా సమాధి దగ్గర ఎప్పటిలాగానే టోకెన్ పద్ధతిని కొనసాగిస్తున్నట్లు, యాత్రీకులు 2009 జనవరి 30 ఉదయం 8 గంటలకు ముందుగా రాకూడదని, అలాగే ఫిబ్రవరి 1, మధ్యాహ్నం 12 గంటలలోపు వారి గమ్యస్థానాలకు తిరిగి వెళ్ళాలని ఆయన కోరారు.

## వసతి

దిగువ మెహెరాబాద్‌లో వసతి సౌకర్యం కోరువారు ఒక్కొక్కరికి రు.50/– మని ఆర్డర్ లేదా బ్యాంకు డ్రాఫ్టు ద్వారా – **అమరతిథి డొనేషన్స్, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్ట్, పోస్ట్ బ్యాగ్ నెం.31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర – 414 001 – 2009 జనవరి 7 లోగా పంపవలసి వుంటుంది.**

బస ఏర్పాటుకై పంపే సమాచారంలో ఎంతమంది పురుషులు, స్త్రీలు హాజరవుతున్నారో స్పష్టంగా తెలియజేయాలి. 7 సంవత్సరాలలోపు పిల్లలకు డొనేషన్ పంపవలసిన పనిలేదు. ముందుగా వసతి ఏర్పాటు చేసుకోకుండా అమరతిథి రోజులలో నేరుగా వచ్చేవారు– ఎంక్వైరీ కౌంటర్ వద్ద ప్రతి ఒక్కరికి రు.100/– డొనేషన్ రూపంలో చెల్లించవలసివుంటుంది.

పరుపులు కోరువారు ఒక్కొక్క పరుపుకు రు.45/– చొప్పున **శ్రీ అశోక్ సేర్, కేరాఫ్ విలాస్ మండప్, శని చౌక్, జునా మంగళవార్ బజార్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర – 414 001 మని ఆర్డర్ ద్వారా జనవరి 7వ తేదీలోగా పంపవలసింది.**

పింపల్‌గాంలోని మెహెరాజాద్‌కు జనవరి 26 నుండి ఫిబ్రవరి 4 వరకు యాత్రీకులను అనుమతించరు.

అహ్మద్‌నగర్ రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులు జనవరి 30 ఉదయం 7 గంటలనుండి నడుపుతున్నట్లు ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది.





## మెహెర్ సందేశం

**If we feel for others in the same way as we feel for our own dear ones, we are loving God**

**If instead of robbing others to help ourselves, we rob ourselves to help others, we are loving God - Meher Baba**

*భగవంతుడ్ని ప్రేమించడమంటే మనకు అత్యంత ఇష్టమైన వారి కోసం ఏరకంగా పరితపిస్తామో ఇతరుల కోసం కూడా అదేమాదిరిగా ప్రవర్తించండన్నారు మెహెర్‌బాబా*

*ఇతరుల్ని పీడించి నీవు లాభం పొందేకంటే, నీకు నీవుగా ఇతరులకు సహాయపడటానికి ప్రయత్నించు– అదే భగవంతునికి ఎంతో ప్రీతి అని మెహెర్‌బాబా*

గౌరవ సంపాదకులు

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

వ్యవస్థాపకులు:

**దశిక ప్రసాదరావు**

040-65699611

040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | యం.ఆర్.ధాకే ఫాల్కర్ | 6–10 |
| 3. | ఆంధ్రుల అతిథిగృహం | 11 |
| 4. | మెహెరాబాద్ కబుర్లు | 12–13 |
| 5. | మంచీ– చెడులు | 14–17 |
| 5. | విజయవాడలో సహవాస్ | 18–19 |
| 6. | లార్డ్ మెహెర్ | 20–25 |
| 7. | బాటసారులు | 26–27 |
| 8. | అనంతపురం | 28 |
| 9. | మెహెరాబాద్ కబుర్లు | 30–33 |
| 10. | మా మాటలు | 34–37 |
| 11. | జీవిత సభ్యులు | 38 |

### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# రాజమండ్రి కేంద్రం ప్రారంభోత్సవం

**నవంబరు 30, ఉదయం 9 గంటలకు**



పావన గోదావరి నదీతీరాన రెండు అంతస్థుల్లో ఎంతో అందంగా నిర్మించిన రాజమండ్రి అవతార్ మెహెర్‌బాబా కేంద్రాన్ని స్థలదాత, శ్రీ ముక్కు లక్ష్మీనారాయణ దంపతులు, శ్రీ యం.వి.ఆర్.కె.బాలాజీలచే నవంబరు 30, ఉదయం 9 గంటలకు లాంఛనంగా ప్రారంభింపచేసి బాబా ప్రేమికులకు అంకితమిస్తున్నారని కార్యదర్శి శ్రీ కె.మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా ప్రత్యేక సహవాస్, నగర సంకీర్తన, భజనలు, గోష్ఠి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ డి.వి.కె. రమేష్, గవర్నమెంట్ ప్లీడర్, రాజమండ్రి, శ్రీమతి అక్కయ్య, శ్రీ కాకి సత్యం, శ్రీమతి & శ్రీ కె.హెచ్.కె.ప్రసాద్, శ్రీ వెంకోబరావు, శ్రీ బి.రామక్రిష్టయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా కార్యనిర్వాహకులు కోరుతున్నారు.

# హెల్ప్‌లైన్

మెహెర్‌బాబా పత్రిక బట్వాడాకు సంబంధించి మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే శ్రీ **యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841,** శ్రీ **కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# జాప్యం వద్దు!!

నిస్వార్థ సేవ-Selfless service, ఇదే మెహెర్‌బాబా తన ప్రేమికులకు తరచు తరచు తరచు చెప్పారు.

**Think of others more than of yourselves; use up your bodies in service. This is absolutely necessary, if you want to realize God.**

నీవు భగవంతుని చేరుకోవాలనుకుంటే- ఇతరుల సేవకే మీ శరీరాలను ఉపయోగించండి. మీ కోసం కంటే, ఇతరుల మేలు కొరకు ఎక్కువగా ఆలోచన చేయండి- అని మెహెర్‌బాబా పలు సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పారు.

**Always think of helping, and not of results. Never worry about results, because "Selfless service" means trying to help others, not even thinking "I am doing this or that. Always work with your heart for the best, and don't worry". - Meher Baba**

ఎలాంటి ఫలితం ఆశించకుండా నీకు చేతనయిన సహాయం మీ తోటివాళ్ళకి అందించమని పలుమార్లు తన ప్రేమికులకు మెహెర్‌బాబా గుర్తుచేశారు.

ఇవన్నీ మెహెర్‌బాబా పాఠకులకు తెలియదని కాదు.

కేవలం చర్వితచరణమే..

ఐతే, ఒక్కమాట. దయచేసి వీలైతే పరిశీలించండి!! !!!

ప్రతిరోజూ రాత్రి 7 గంటలనుండి చలి వణికించేస్తోంది. ఇది రాబోయే రెండు నెలలో మరింత ఎక్కువవుతుంది కూడా. తలదాచుకోవడానికి గూడులేక రైలు, బస్టేషన్లు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, అంగళ్ళు దగ్గర గజగజ వణుకుతూ వుండేవాళ్ళని చూసి- అయ్యో అని జాలి పడటంకంటే కనీసం మన ఇళ్ళలో, మనం వాడుకోని, మూలనపడేసిన కాసిని దుప్పట్లు, ఇతర దుస్తులు- అలాంటి వారికి అందజేయండి!!

ఈ పనిని సెంటర్‌ల వారిగా సమిష్టిగా చేయగల్గితే భగవంతుడైన మెహెర్‌బాబాకి ఎంతో ఇష్టమనీ ఆలోచించండి!!

ప్రతి ఒక్కరూ కనీసం ఒక జత దుస్తులైనా ఒకరిద్దరికి అందజేయాలను కోవల్సింది.

ఈ విషయంలో దయచేసి ఎలాంటి జాప్యం చేయొద్దు!!

# ధాకేజీ జీవిత సంగ్రహం నుంచి

## ఆరంగాం దళితులతో అవతారుడు

**ధాకేఫాల్కర్ మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా నిర్వహిస్తున్న స్కూల్లో ప్రిన్స్‌పాల్‌గా పనిచేశారు. ఆ రోజుల్లో జరిగిన సంఘటనల సారాంశమే ధాకే ఫాల్కర్ ప్రచురించిన In the Company of Avatar Meher Baba ... పుస్తకంలోని పలు అంశాలు... ఆ పుస్తకంలో ఆరంగాం హరిజనులతో అవతారుని సాంగత్యం గురించి ధాకేజీ ఇలా వివరించారు. దయచేసి పరిశీలించండి.**

• • •

మెహెర్‌బాబా ఆరంగాంలోని దళితులతో అతి సన్నిహితంగా ఉండేవారు. మెహెరాబాద్‌లో వారు ప్రతినిత్యం బాబావారి దర్శనం చేసుకునేవారు. బాబాకు ఆరతి పట్టేవారు.

ఒకరోజున బాబావారితో మాట్లాడుతూ చనిపోయిన జంతువుల మాంసం మీరు తింటున్నారా? అని ప్రశ్నించారు. వాళ్ళు తింటున్నామనే జవాబిచ్చారు. బాబా ఎదుట అబద్ధం చెప్పలేరు కదా!

చనిపోయిన జీవుల మాంసం తింటే అనేక రోగాలబారిన పడవల్సివస్తుందని, అలా చేయొద్దని- బాబా వారిని మందలించారు. మేం పేదవాళ్ళం కదా!! ఆ చనిపోయిన జంతువులే తినడానికి మాకాధారం బాబా అన్నారు.

బాబా ఏమన్నారో తెలుసాండి!! ఇకపై మీరు చనిపోయిన జంతువుల్ని తినమని నా ఎదుట వాగ్దానం చేయమన్నారు. మీ అందరికి, ఆ మేరకు ప్రతినెలా సరిపడినంత, ధాన్యం పంపిస్తానన్నారు. అందుకు వారందరూ అంగీకరించారు. బాబా ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా ఒక అరబస్తా ధాన్యం వారికి పంపుతున్నారు.

అయితే, ఒక రోజున ఎగువ మెహెరాబాద్‌కు వెళ్ళేదారిలో వచ్చే రైల్వే క్రాసింగ్ దగ్గర రైలు పట్టాలు దాటుతూ మూడు నాలుగు మేకలు రైలు క్రిందబడి చనిపోయాయి. ఇది తెలుసుకున్న కొందరు దళితులు - అలా చనిపోయిన నాలుగు మేకలను తీసుకెళ్ళి వండుకుని తిందామనుకున్నారు.

మరి కొందరయితే బాబాకి ఇచ్చిన వాగ్దానం గుర్తుచేసుకున్నారు. ఏదైతేనేమి, కొంతమంది ఆ చనిపోయిన మేకలను ఇంటికి తీసుకెళ్ళి వంటకం ప్రారంభించారు.

అలా పొయ్యిమీద వంట జరుగుతుంటే, బాబాకు విధేయులై వున్నవారు బాబా





చెవిన ఈ సంఘటన ఉన్నది ఉన్నట్లు చెప్పారు.

బాబా తన శిష్యులతో కల్సి మృతకళేబరాలతో వంట చేస్తున్న వారి ఇంటి దగ్గరకు వచ్చారు.

బాబాను చూసిన ఆ దళితులు అవాక్కయ్యారు.

తప్పయిపోయిందని క్షమించమన్నారు.

ఒక గొయ్యి తీసి, దానిలో ఆ మేకల శరీరాలు ఉంచి, ఆపై మట్టితో కప్పమన్నారు బాబా. వారందరూ బాబా చెప్పినట్లే చేశారు. మీరంతా మంచి పని చేశారు. ఇకపై నాకిచ్చిన వాగ్దానం నిలబెట్టుకొండని హితవు చెప్పారు.

అంతేకాదు బాబా వారందరికీ, నెయ్యి, బెల్లం, మంచి కూరగాయలతో శాఖాహార విందు భోజనం పెట్టించారు. వీరంతా ఎంతగానో ఆనందించారు.

ఆరంగాం ప్రజలు బాబా దగ్గర ఎంతో వినయ విధేయతలతో వున్నారు.

తప్పుచేసినా ఆయనెప్పుడూ వారిని శిక్షించలేదు.

# అవతారునితో ధాకేజీ సంభాషణ

నేను మెహెర్‌బాబాకు ముందుగానే చెప్పాను.

**ఏమనంటే, ఇక్కడ స్కూల్లో పనిచేసే ఒక ఉద్యోగి/ టీచరుగా మాత్రమే నేను ఉంటాను అంతేకానీ, ఆధ్యాత్మికత నా ఒంటబట్టదని ముందుగానే బాబాకు చెప్పాను. ఆ మాటలనే ఆయన మరోమారు ఒక సందర్భంలో బాబా ఎదుట ప్రస్తావించవల్సివచ్చింది. అదేమిటో- ఆ వివరాలు చదవండి!!**

కొన్ని నెలలు అయ్యాక, రోజూ స్కూలుకి సైకిలుపై రాలేక- మెహెరాబాద్‌లోనే బాబా మండలి - శిష్యులందరితో కలిసి ఉంటానని అందుకు అనుమతి తీసుకున్నాను. వారానికి ఒకరోజు, ఆదివారంనాడు అహ్మద్‌నగర్ వెళ్దామని నిర్ణయించుకున్నాను. అందుకు బాబా నాకు అనుమతి ఇచ్చారు. ఆ మాదిరిగా బాబా సమక్షంలో 24 గంటలు ఉండే అవకాశం వచ్చింది. ఒక రోజున ఏమయ్యిందంటే, మండలి సభ్యుడు బువాసాహెబ్ ఏమన్నారంటే- **మెహెర్‌బాబా - సాక్షాత్తూ భగవంతుడు- అని ప్రతిన చేసి, బాబా వున్న గదిలోనికి వెళ్ళి, బాబా పాదాలు తాకి- నమస్కరించమన్నారు**. నన్ను ఒక్కడినే కాదు. స్కూల్లో పన్జేస్తున్న వారందర్ని అలా ప్రతిన చేసి, ఒక గంధం చెక్కముక్కని దగ్గర్లోని అగ్నిలో ఆహుతి చేయమన్నారు. అందరూ- బువాజీ చెప్పినట్లే చేశారు. అనంతరం లైన్లో బాబా వున్న గదిలోకి వెళ్ళి ఆయన పాదాలకు ప్రణమిల్లారు.

అదే లైన్లో క్యూలో వున్న నా వంతు వచ్చింది. నేను ఆయన్ని భగవంతునిగా ఏమాత్రం నమ్మడం లేదు. అలాంటి ప్రతిజ్ఞ నేను చేయనని ఖరాఖండీగా బువాజీతో తెగేసి చెప్పాను.

**I said, I would not accept Baba as God and refused to take the Oath.**

ఆ తర్వాత బాబా ఎదుట నిల్చున్నాను. బువాజీ కూడా నా పక్కనే ఉన్నాడు. నేను ఆయనతో అన్న మాటలు బాబా చెవిన వేశాడు. బాబా నాకేసి చూసినప్పుడు, నేను అన్నమాటలకు కట్టుబడేవున్నానన్నాను.

నాకు భగవంతుడు అంటే ఏమీ తెలియదు. అలాంటప్పుడు నిన్ను భగవంతుడు అని ఎలా చెప్పగలను. అందుకే ప్రతిజ్ఞ చేయలేదని, అందుకు నన్ను మన్నించమని బాబాతో అన్నాను.

**"I do not know God. How can I then identify you as God!! So, I did't take the Oath. You pleae excuse me"**

బువాసాహెబ్‌తో బాబా ఏమన్నారంటే– నాకూ ధాకేల మధ్య వున్న సంబంధం కేవలం యజమాని– ఉద్యోగస్థుల మాదిరిది మాత్రమే.

కాబట్టి ధాకే ఎలాంటి ప్రతిన చేపట్టాల్సిన పన్లేదు. ధాకే గొప్ప నిజాయితీపరుడు. అతని గురించి నీవేమి పట్టించుకోవద్దని బువాజీని బాబా హెచ్చరించారు.

**"A day will come when he accepts me as God"**

ఏదో ఒకరోజున ఆతను నన్ను భగవంతునిగా అంగీకరిస్తాడనీ బాబా అన్నారు.

అదే జరిగింది కదా !!

## జూబ్లీహిల్సు సెంటర్ 22వ వార్షికోత్సవం

హైదరాబాద్‌లోని జూబ్లీ బాబా సెంటర్ 22వ వార్షికోత్సవం నవంబరు 14న ఉ॥9 గంటల నుంచి 4 గంటల వరకూ ప్రత్యేక గోష్ఠులు, భజనలు, నాటికల ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో బాబా ప్రేమికులు, హైదరాబాద్ చుట్టు ప్రక్కల జిల్లాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండ్లిపిలుపు

చి॥ల॥సౌ॥ డా॥ విజయలక్ష్మి మెహర్ శిల్ప వివాహము చి॥ సతీష్‌తో శ్రీ వాసవి ప్రార్థనా మందిరము, భీమునిపట్టణములో 5.11.2008, బుధవారం జరుపుతున్నట్లు శ్రీనేమాని కృష్ణమూర్తి దంపతులు ఆహ్వానం పంపారు.





# గజదొంగ - సత్యమాంగ్

ఆరంగాంలో సత్యమాంగ్ అనే గజదొంగ వుండేవాడు. ఇతను చాలా చురుకైన వాడు, బలిష్టుడూను. ఎంత ఎత్తైన గోడనైనా అవలీలగా దూకేయగలడు. భుజం పై ఎప్పుడూ గొడ్డలి పెట్టుకునేవాడు. సత్యమాంగ్ కొంతమంది అనుచరులతో కల్సి– ఒక చిన్న గాంగ్ – గ్రూపు కట్టాడు. వీరందరితో కల్సి ఏదో ఒక గ్రామంలో దొంగతనాలు చేయడం వీరి నిత్య కృత్యమయింది. ప్రతి సోమవారం 'వాల్కి' అనే గ్రామంలో వారం వారం మేకల సంత జరుగుతుంది. కొంతమంది వ్యాపారస్థులు వాల్కి మార్కెట్లో వస్తువులు అమ్ముకుని ఎంతో కొంత డబ్బుతో 'అహ్మద్‌నగర్'కు రాత్రికి తిరిగి వచ్చేవారు. అలా వస్తున్నప్పుడు ఒకరోజు రాత్రి కొంతమంది వ్యాపారుల్ని సత్యమాంగ్ దొంగల బృందం అటకాయించింది. వారి దగ్గరున్న ధనం గట్రాలతో పరారయ్యింది. ఇలా చిన్నా చితక దొంగతనాలుతో కులవృత్తిగా చేసుకుని సత్యమాంగ్ బృందం స్థానిక ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నారు.

ఒక రోజున ఆరంగాం నుంచి ఒక రైతు బాబా దర్శనార్థం వచ్చాడు. ఆ రైతుతోపాటు సత్యమాంగ్ కూడా బాబా దగ్గరకు వచ్చాడు. అతను బాబాతో తన పేరు చెబుతూ 'సత్యమాంగ్' అని చెప్పాడు. – ఎవరూ ఆ గజదొంగ –సత్యమాంగ్‌వి నీవేనా?? అని బాబా ప్రశ్నించితే 'అవును నేనే' ఆ గజదొంగనని –తన గురించి బాబా ఎదుట ఉన్నది ఉన్నట్లుగా ఇలా చెప్పాడు.

నాది చాలా పెద్ద కుటుంబం. పేదవాడ్ని. వెనకా ముందూ నాకంటూ ఏమీలేదు. ఎక్కడైనా పని చేస్తానన్నా ఏ ఆసామీ నన్ను కూలీగా కూడా తీసుకోవడం లేదు. దాంతో నా వాళ్ళను సాకడానికన్నట్లు– దొంగతనం మినహా మరేమీ దారిలేకపోయిందని వాపోయాడు.

దీనివల్ల ప్రజలెంత బాధ పడుతున్నారో తెలుసా? అని బాబా తిరిగి అన్నారు. ఎదుటివారి సొమ్ము దొంగిలించి దాంతో జీవనం గడపటం చాలా నీచమైంది. ఈ వృత్తిని మానివేయమని బాబా హితువు చెప్పారు.

ఈ పనినిమానేస్తే నా జీవనం సాగేదెలా? అని సత్యమాంగ్ బాబాని అడిగాడు. నీవూ– నీ కుటుంబం హాయిగా బ్రతకడానికి నేను సహాయపడతానని బాబా హామీ ఇచ్చారు. ఈ వృత్తిని మానేయమన్నారు.

సత్యమాంగ్ ఒకపట్టాన ఒప్పుకోలేదు. నాకు నల్గురు భార్యలున్నారు. పది మంది పిల్లలున్నారు. వీరికితోడు మరికొంతమంది బాగోగులు కూడా నేను చూసుకోవాలన్నాడు.

బాబా ఏమన్నారంటే నీకు, నీవారందరికీ సరిపడ ధాన్యం- దుస్తులు ఇతరత్రా అన్నీ నేను సమకూరుస్తానని హామీఇచ్చారు. ఐతే సత్యమాంగ్ దొంగతనాలు ఆపుచేస్తానని మాత్రం ప్రమాణం చేయాలని షరతు పెట్టారు. ఆమేరకు, బాబా శిష్యులు - అందరి ఎదుట సత్యమాంగ్ దొంగతనం చేయబోనని బాబాకు ప్రమాణం చేశాడు. అనంతరం బాబా పాదాలు తాకి నమస్కరించాడు.

ఆ ప్రకారంగా ప్రతినెలా ధాన్యం సత్యమాంగ్ కుటుంబీకులు బాబా దగ్గర్నుంచి అందుకుంటున్నారు. ఇలా ఒక సంవత్సరం గడిచిపోయింది. ఈ ఏడాదిలో సత్యమాంగ్ ఎలాంటి దొంగతనాలు చేయలేదు.

ఐతే, ఆ తర్వాత ఒకరోజున ఒక బలహీన క్షణాన సత్యమాంగ్ ఆతని బృందం ఒక గొప్ప ధనవంతుని ఇంట్లోపడి ఉన్నదంతా దోచుకుందామనుకున్నారు. సత్యమాంగ్‌తో పాటు పదిమంది దాకా ఈ వ్యూహంలో వున్నారు. ఆ ధనికుని ఇంటి గది తలుపులు పగులగొట్టారు. తన భుజంపై గొడ్డలితో లోనికి అడుగు పెట్టబోతుండగా ఆ గుమ్మం బయట బాబా ప్రత్యక్షమయ్యారు. దాంతో సత్యమాంగ్ అవాక్కయ్యాడు. తన చేతిలోని గొడ్డలిని క్రింద పడేసి - బాబా పాదాలపై పడి తనతో వున్నవారందర్నీ వెనక్కి వెళ్ళమని చెప్పాడు.

ఆ మర్నాడు బాబా దగ్గరకు తన భార్యపిల్లలందరితో కల్సి వచ్చాడు. ఆక్షణాన బాబాతోపాటు మేమందరం కూడా వున్నాం. బాబా ఎదుట అంతక్రితం రోజు రాత్రి జరిగిన విషయాన్ని బాబా ఎదుట ప్రస్తావించి, తనని క్షమించమని, ఇక తన జన్మలో ఇలాంటి పనులు చేయనని ప్రాధేయపడ్డాడు.

బాబా క్షమించారు.

నీవు చాలా మంచివాడివి. నీవు నాకిచ్చిన మాటపై నిలబడితే, నేను నీ యోగక్షేమాలన్నింటినీ చూసుకుంటానని హామీ ఇచ్చాను.

సత్యమాంగ్ కుమార్తెలను స్కూళ్ళలో చేర్పించారు. పిల్లల్ని స్థానిక ఆసామీల దగ్గర సేద్యంలో కుదిర్చారు. ఇక ఆ తర్వాత చనిపోయేదాకా ఎప్పుడూ సత్యమాంగ్ దొంగతనాలకు పాల్పడలేదు. ఆ మాదిరిగా బాబా గజదొంగని సంస్కరించి- రుజు మార్గంలో నడిపించారు.





# మెహెరాబాద్‌లో ఆంధ్రుల అతిథి గృహం



మెహెరాబాద్‌లో ఆంధ్రుల కోసం ప్రత్యేకంగా నిర్మింప తలపెట్టిన అతిథిగృహం నిర్మాణపు పనులు చురుకుగా కొనసాగుతున్నాయని కార్యదర్శి/కోశాధికారి శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అతిథిగృహం నిర్మాణ అంచనా వ్యయం సుమారు రు 30 లక్షలు పైగా ఉందన్న విషయం బాబా ప్రేమికులందరికీ విదితమే. కాగా, గత రెండునెలలుగా బాబా ప్రేమికులు సుమారు రు. 11 లక్షలు విరాళంగా అందజేశారు. 2009 ఫిబ్రవరి/ మార్చి నెలకల్లా భవన నిర్మాణపు పనులు పూర్తిచేయ్యాలని సంకల్పించిన దృష్ట్యా, బాబా ప్రేమికులు త్వరితగతిన తాము ప్రేమతో అందజేయవల్సిన విరాళాలు ఏదేని జాతీయ బ్యాంకులో Crossed డిడి/ చెక్కుల రూపంలో శ్రీ వై.ఎస్.రావ్, Secretary cum Treasurer, Andhra Rest House పేరున పంపవల్సిందిగా విజ్ఞప్తి

బాబా ప్రేమికులు అందజేసే విరాళాల ఆధారంగా నిర్మించే ఈ బృహత్తర నిర్మాణంలో అందరూ తమవంతుగా సహకరించాలని, శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో కోరారు. నిర్మాణపు పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, ఇంతవరకూ అందిన విరాళాలు రూ.11 లక్షలుకు గాను, మొత్తం రు. 12 లక్షలు పైబడి ఖర్చు అయ్యిందని ఐటమ్ వారీగా జమాఖర్చులు పట్టిక శ్రీ రావ్ పంపారు.

## జీవిత సభ్యులు:

రూ.25,000/- ఆ పైన విరాళంగా అందించే ప్రేమికుల్ని జీవిత సభ్యులుగా నమోదు చేయాలని వారికి అతిథి గృహంలో వసతి ఏర్పాటు కల్పనలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు ప్రతిపాదనను ఆమోదించినట్లు శ్రీ వై.ఎస్.రావ్ తెలిపారు.

కాగా, బాబా ప్రేమికులు జీవిత సభ్యులుగాను, లేదా వారి స్థోమతను బట్టి తగిన ఆర్థిక సహాయం మరిక జాగుచేయక తక్షణం తగిన రీతిన స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు: శ్రీ వై.ఎస్.రావ్, 09848111671, 9011751910 సంప్రదించగలరు.

# మెహెరాబాద్ కబుర్లు

## *మా ప్రత్యేక ప్రతినిధి*

**బాబా సన్నిధిలో ఎందరో వస్తూండటంతో ఎన్నో కొత్త, పాత సంగతులు తెలుస్తున్నాయి. మేం 2008 అక్టోబర్ నెలలో మెహెరాబాద్‌లో ఓ వారం రోజులుపైగా అక్కడున్నాం. ఆ సమయంలో మేం విన్న విషయాలు, విశేషాలు మెహెర్‌బాబా పత్రిక పాఠకుల కోసం ప్రత్యేకంగా అందజేస్తున్నాం. ఇకపై ఆ విషయాలను పరిశీలించండి.**

ఆజ్మీరు నుంచి వచ్చిన వో ప్రొఫెసరుగారు చెప్పిన కథ ఆసక్తికరంగా వుంది. పునా నగరానికి మాతా ఆనందమయి వస్తోందని ప్రకటించారు. అధికార అనధికార ప్రముఖులు పెద్ద అట్టహాసంగా ఏర్పాట్లు మొదలు పెట్టారు. నగరాన్ని రంగురంగుల తోరణాలతో అలంకరించారు. నాలుగు వీధుల కూడళ్ళలో ఆనందమయి నిలువెత్తు చిత్తరువులు పెట్టారు. పూనా మేయరు అయితే మాతాజీకి ఘనంగా పౌరసన్మానం చేయాలనుకొన్నారు. ఇంత హడావుడి ఎందుకో తెలుసా? అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మాతా ఆనందమయి శిష్యురాలు. మాతాజీ ఇచ్చిన రుద్రాక్ష దండ ఇందిరాగాంధీ ఎప్పుడూ ధరించేది. మహారాజుకి గురువు, అందరికీ ఆరాధ్యుడే కదా. అప్పట్లో బాబావారు గురుప్రసాద్‌లో వుంటున్నారు. ఆనందమయి రాక సృష్టించిన అలజడి మండలి వారికి కించిత్ ఆశ్చర్యం కల్గించింది.

ఏరుచ్ అయితే వుండబట్టలేకపోయాడు. బాబాతో మనసులోని మాట చెప్పేశాడు. 'చూశావా బాబా' ఇక్కడేమో అవతారుడున్నాడు. కానీ నగరమంతా ఆనందమయి దర్శనం కోసం తపిస్తున్నారు అన్నాడు.

ఏరుచ్ ఆంతర్యం బాబాకి అర్థమయింది. దేవదేవుడే మానవుడుగా మానవుల మధ్య వుంటే ఎవరూ పట్టించుకోవటంలేదేనని బాధపడుతున్నాడని బాబా గ్రహించారు. ఎప్పటిలా చిరునవ్వు నవ్వి, వో చిన్న కథ చెప్పారు. రాజుగారి అంతఃపురానికి జనం రారు. జనం వెళ్ళేది రాజ దర్బారుకే. అక్కడ మంత్రులు, అధికారులు సభతీరి ప్రజల గోడువింటారు. మరి రాజుగారు ఎప్పుడోకాని సభతీరరు. ఆయన తను రాజవాసంలోనే ఎక్కువగా వుంటారు. అవసరాన్ని బట్టి మంత్రులు, ఉన్నతాధికారులు, రాజుని దర్శిస్తారు. ఇది లోకరివాజు అని బాబా అన్నారు.

ఏరుచ్ బదులు చెప్పలేదు.

ఈ సంఘటన జరిగిన రెండురోజులకి మాతా ఆనందమయి గురుప్రసాద్‌కి వచ్చారు.





బాబా పాదాలు తాకారు. పాదాలపై శిరస్సు పెట్టి వందనం చేశారు.

బాబా ఆమె తల నిమిరి ఆశీస్సులు చెప్పారు.

●●●

మెహెరాబాద్‌లో స్థిరపడిన బాబా ప్రేమికుల్లో చెప్పుకోదగ్గ వ్యక్తులు శామ్ కేరావాలా, ఆయన శ్రీమతి రోషన్ కేరావాలా. దిగువ మెహెరాబాద్‌లో ఎకరంన్నర భూమిని ఎప్పుడో కొనుక్కుని, రెండస్థుల ఇళ్ళు కట్టుకొని వుంటున్నారు. వస్తుతహా అహ్మద్‌నగర్ నివాసులు. అందువల్ల చిన్నప్పటినుంచీ బాబా దర్శన భాగ్యం కల్గింది. ఎన్నో విషయాలు తెలుసు. సూఫీ సాహిత్యం క్షుణ్ణంగా వచ్చు. మెహెర్ పిలిగ్రిమ్ సెంటరులో అడపాదడపా కేరావాలా దంపతులు మాట్లాడుతూ వుంటారు. వీరి ప్రసంగం తరచు సోమవారం ( 10.30 నుంచి గంటన్నరకి పైగా) ఉంటుంది.

శామ్ కేరావాలా వాణిజ్య నౌకల్లో రేడియో ఆఫీసరుగా 30 సంవత్సరాలు పైగా పనిచేశాడు. ఆ రోజుల్లో వొకసారి బాబాని దర్శించడానికి వస్తే, బాబా కుశల ప్రశ్నలు వేస్తూ, "నువ్వు సముద్రంపై ఎక్కువగా తిరుగుతుంటావు కదా, నీ నౌకలు చలి ప్రదేశాలకి వెడతాయా? అని అడిగారు.

ఈ ప్రశ్న కోసమే ఎదురుచూస్తునట్లు, శామ్ ఠపీమని చెప్పేశాడు. "అవును బాబా! నేను సముద్రంపై చాలా రోజులు ప్రయాణం చేస్తాను. మా నౌకలు నార్వే, స్వీడన్ వంటి చలి ప్రదేశాలకి తరుచు వెడుతుంటాయి" అన్నాడు.

"అయితే వో పనిచేయి, కొంచెం మందు తీసుకో' అంటూ బాబా చేత్తో సంజ్ఞలు చేశారు". అలా బాబా చూపించిన చిన్న కొలమానం ప్రకారం ఆల్కహాలు తీసుకునే వాడిని. అందువల్లనే త్రాగుడికి బానిసని కాలేదు", అని శామ్ అన్నారు.

*మరిన్ని వివరాలు పేజీ 28లో*

# మంచిర్యాలలో

దసరా పండుగ సందర్భంగా మంచిర్యాల సెంటర్‌లో నగర సంకీర్తన, బాబా ప్రవచనముల పఠనం, ప్రార్థనలు చేయడమైంది.

# పాలకొండ

శ్రీ బాసూరు పకీరుదాస్ 7.10.2008 ఉదయం 6 గంటలకు బాబాతో ఐక్యమయినట్లు క్రిష్ణం నాయుడు తెలిపారు.

*(గత సంచిక తరువాయి)*

## Discourses by Meher Baba
## • GOOD AND EVIL

# మంచీ- చెడులు




*- డా॥ యం.బి.వి.ఐ.ఆర్.శర్మ*
*ఎం.ఏ., పి.హెచ్.డి*

**అహంకారాన్ని మంచి సంస్కారాలలోనికి మార్చుట**

ప్రస్తుతం ఉన్న సంస్కారాలతో సంబంధం లేకుండా మంచి సంస్కారాలు వచ్చి చేరుతూ ఉంటే ఏదోదిశగా అవి కావలసిన దానికంటే యింకా ఎక్కువగా చేరుకోటానికి అవకాశసం ఉంది, వాటితో బాటు యితర చెడు సంస్కారాలు ఉంటాయి. ఉదాహరణకు, స్వయంగా తెచ్చిపెట్టుకున్న బాధలు, కఠినమైన సన్యాసం ద్వారా కొన్ని రకాల సంబంధాలను తెంచుకోవచ్చు, కాని యితర రకాల సంబంధాలు యీ అభ్యాసాలనవలన అట్లాగే ఉండిపోతాయి. అటువంటి వాటి జోలికి పోకుండా సాధకుడు నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ఈ అభ్యాసాలవలన సృష్టింపబడిన సంస్కారాల శక్తి ప్రోత్సహింపబడుతుంది. సాధకుడు యింకా వాటిని అభ్యసిస్తూనే ఉ ంటాడు. అటువటి సందర్భాలలో పరిమితి అహంకారాన్ని ఆపకుండా మంచి సంస్కారాలు అధికంగా సృష్టింపబడతాయి. అనుబంధం యొక్క యితర రూపాలజోలికి పోకుండా ఉన్నప్పటికీ, తరువాత నిరుపయోగమవుతాయి. అహంకారం యీ క్రొత్తగా వచ్చిన మంచి సంస్కారాలకు మార్చబడి వాటి ద్వారా జీవిస్తూ ఉండవచ్చును.

• Discourses- by Meher Baba, Good and Evil - Page 61-66





**సంస్కారాలను సర్దుబాటు చేసుకోవటం అవసరం**

అభివృద్ధి అనగా కేవలం పుణ్యాన్ని కూడబెట్టుకోటంకాదు. దాని కొరకు సంస్కారాలను తెలివి తేటలతో సర్దుబాటు చేసుకోవటం అవసరం. చైతన్యంలోని ప్రతి కేంద్రము తనకు తెలియకుండానే సత్యము (Truth)ను తెలుసుకొనుటకు పోతుంది. మనస్సు యొక్క స్వాభావిక గుణము పరిస్థితులకు సంబందించిన ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే వ్యతిరేకతను తెచ్చిపెట్టుకుంటుంది. కాని అట్లు దానిని స్వతంత్రంగా వదలి పెట్టటానికి అది ఒక యాంత్రికమైన, తనంతటతాను పనిచేసే ప్రక్రియ కాదు. సాధకుడు స్వతంత్రించి, తెలివి తేటలతో చేసే సరియైన ప్రయత్నముకాదు. సామాన్యంగా సద్గురువు యొక్క గట్టి సహాయం పొందే అదృష్టం లేకుండా, వాస్తవంగా కావలసిన దానిని పొందటం అసంభవం. ఒక ప్రత్యేకమైన సందర్భంలో సాధకునికి ఏది కావాలో దానిని సూటిగా చూడగలశక్తి సద్గురువుకే ఉంటుంది.

**మంచి యొక్క జైలు**

పరిమిత జీవియొక్క అస్థిరమైన జీవితానికి మంచి సంస్కారాలు మాధ్యమమని గ్రహించారు ఎవడైనా తాను మంచివాడిననీ, చెడ్డవాడు కాదని అనుకుంటే యీ నమ్మకంతోనే గుర్తించబడటం ద్వారా తనను తాను సమర్ధించుకుంటాడు. ఆ నమ్మకం నూతన రూపంలో నిరంతరము ఉన్న వేరైన ఉనికి. కొన్ని సందర్భాలలో అహంకారం తనకొరకు నిర్మించుకునే యీ క్రొత్త యింటిని పడగొట్టటం చాలాకష్టం, ఎందుకంటే తననుతాను మంచితో గుర్తింపబడటం, చెరుపుతో గుర్తింపబడటం కంటే ఎక్కువగా ముగుస్తుంది. చెరుపుతో గుర్తింపబడడం చాలా తేలిక, ఎందుకనగా చెడును చెడుగా చూచినప్పుడు చైతన్యం మీద దానికున్న పట్టు సడలిపోతుంది. మంచికి ఉన్న పట్టును వదులుచేయటం చాలా కష్టం, ఎందుకంటే చెరుపుతో ఉండే అనుకూలమైన వ్యతిరేకత ద్వారా మంచి తనను తాను సమర్ధించుకునే గుర్తును కలిగి ఉంటుంది. కానీ, కాలక్రమేణ సాధకుడు తన క్రొత్త జైలుతో విసిగిపోతాడు. అసలు విషయం తెలిసికొనిన తరువాత మంచి చెడుల ద్వంద్వాన్ని అధిగమించటం ద్వారా, అతడు తన వేరైన ఉనికిని వదులుకుంటాడు.

**మంచి చెడుల పోలిక**

అహంకారము తన గుర్తింపును అనే యింటిని చెరుపుకు యిచ్చి మంచిని గుర్తించే యింటిని తీసికొంటుంది. ఎందుకంటే మంచి అభివృద్ధి పరచటానికి ఎక్కువ అవకాశం యిస్తుంది. తొందరగానైనా ఆలస్యంగానైనా సాధకుడు క్రొత్త యిల్లు పరిమితి కంటె తక్కువగా లేదని గ్రహిస్తాడు. చెరుపుతో ఉన్న గుర్తింపును వదలించుకోవటం కంటే

మంచితో ఉన్న గుర్తింపును వదిలించుకోవటం ఎక్కువ కష్టం కాదు. చెరుపు యొక్క యింటికి సంబంధించిన కష్టం అది ఒక పరిమితి అని తెలిసికొనేటంత కష్టంకాదు. కాని అసలు విషయం తెలుసుకొనిన తరువాత దానిని (ఆ యింటిని) పడగొట్టటం అంత కష్టం కాదని తెలుసుకుంటాడు. మంచికి సంబంధించిన యింటిని పడగొట్టటం, అది ఒక పరిమితి అని తెలిసికొనిన తరువాత దానిని పడగొట్టటం అంత కష్టంకాదు. జంతుసంస్కారాలు బాగా వేళ్ళుపాతుకొని ఉండటం వలన వాటి ప్రాచీన ఉద్గమం (Origin) సుదీర్ఘకాలం కూడబెట్టపడి ఉండటంవలన, యీ భేదం ఏర్పడుతుంది. చెరుపు ఎట్లు బంధిస్తుందో మంచికూడా అదే విధంగా బంధిస్తుంది అని తెలుసుకోవటం చాలా ముఖ్యం. కాని మంచి వలన కలిగే బంధాన్ని అది ఒక పరిమితి అని తెలుసుకొనిన తరువాత తెంచుకోవటం చాలాతేలిక.

**పరస్పరం త్రోసిపుచ్చుకునే సంస్కారాల పోలిక**

అహంకారం చెడ్డ సంస్కారాలలోనో, మంచి సంస్కారాలలోనో లేక యీ రెండింటియొక్క మిశ్రమంలోనే ఉంటుంది. అందు వలన అన్ని సంస్కారాల నుండి మంచి సంస్కారాలు చెడ్డవాటిని అణచివేసి, వాటితో సమతౌల్యంగా ఉండటం ద్వారా గానీ లేక కొన్ని చెడ్డ సంస్కారాలు మంచి వాటిని అణచివేసి వాటితో సమతౌల్యంగా ఉండటం ద్వారాగానీ, చైతన్యం అభివృద్ధిని పొందుతుంది. ఒక పాత్ర మురికిగా ఉన్నప్పుడు దానిని సబ్బుతోను, నీళ్ళతోను కడిగి శుభ్రం చేస్తారు. మంచి సంస్కారాలు చెడ్డవాటిని అణచివేయటం అటువంటిదే. పాత్ర జిడ్డుగా ఉంటే దానిని బూడిదతోను, నీళ్ళతోను కడగటం ఒక పద్ధతి. ప్రపంచంలో జిడ్డు లేని చాలా వస్తువులలో బూడిద ఒకటి, అనగా జిడ్డుకు వ్యతిరేకమైనది. అందువలన జిడ్డుగా ఉన్న పాత్రను బూడిద పెట్టి తోమటం తేలిక. ఇది చెడ్డ సంస్కారాలు మంచి వాటిని తొలగించటం వంటిది.

**సంస్కారాలకు మంచిచెడులకు అతీతంగా ఉన్న దానిని తెలుసుకొనుట.**

సరియైన సమతౌల్యము గాను మంచి, చెడు సంస్కారాలు పరస్పరము త్రోసిరాజు అంటూ ఉంటే అవి రెండూ అదృశ్యమవుతాయి. అందుకు ఫలితంగా మనస్సు స్వచ్ఛంగా ఉంటుంది. దానిలో యితర విషయాలు ఉండవు. అప్పుడు దానిలో వాస్తవము (Truth) ఎటువంటి ఆటంకము లేకుండా, ప్రతిబింబిస్తుంది. ఆత్మమీద ఎప్పుడూ ఏదీ వ్రాయబడి ఉండదు. సంస్కారాలు మనస్సులో జమ అయి ఉంటాయి. ఆత్మలోకాదు, ఆత్మ ఎల్లప్పుడు నిష్కల్మషంగా ఉంటుంది. అయితే మనస్సు స్వచ్ఛంగా ఉన్న అద్దంవలె ఉన్నప్పుడే వాస్తవాన్ని ప్రతిబింబింపచేస్తుంది. మంచి చెడు సంస్కారాలు అదృశ్యమైనప్పుడే మనస్సు ఆత్మను చూస్తుంది. అది కాంతి (Illumination).

మనస్సు ఆత్మను చూడటిమంటే ఆత్మ తనను తాను తెలుసుకోటం వంటిది కాదు. ఎందుకంటే ఆత్మ మనస్సుకాదు. అది మనస్సుకు అతీతంగా ఉండే భగవంతుడు, అందువలన మనస్సు ఆత్మను చూచిన తరువాత కూడా ఆత్మ తనను తాను వాస్తవమని తెలుసుకుంటే అది ఆత్మలో లీనమై పోవాలి. తెలుసుకొనుట (Realization) అంటే యిదే. ఈ దశలో మనస్సు తనలో ఉండే మంచి చెడు సంస్కారాలన్నీ అదృశ్యమైపోతాయి. అది మనస్సుకు అతీతమైనదశ, అందువలన అది మంచి చెడుల భేదానికి అతీతమైనది. ఈ దశను దృష్టిలో పెట్టుకొని చూస్తే అభేద్యమైన ఒకే ఒక ఉనికి ఉంది. దాని లక్షణాలు అనంతమైన ప్రేమ, శాంతి, ఆనందము, జ్ఞానము, మంచి చెడులమధ్య ఉండే శాశ్వతమైన తగాదా కనుమరుగవుతుంది. ఎందుకంటే అక్కడ మంచిలేదు, చెడులేదు, సంయుక్తము, అవిభాజ్యము అయిన భగవంతుని జీవితము మాత్రమే ఉంటుంది. ***(సమాప్తం)***



**క్రొత్త ఆడియో ఆల్బం**

# పండగమ్మ పండగే

**పండగమ్మ- పండగే!!**

**బ్రతుకంత పండగే. మెహెరు దేవుడు అండనుండ పండగమ్మ పండగే!! !!!!**

ఇదో చక్కని జావళి. బాబా ప్రేమికులందరికీ సుపరిచితమైన విజయనగరం రమణ, అలా అనేకంటే ఆర్టీసీ మేనేజర్, రమణ యొక్క స్వీయరచనా- గానం ఇది.

ఈ పాట ఆయన పేటెంట్ అనొచ్చు. గుండెలోతుల్లోంచి, ఆర్ద్రతతో ఆలాపించే రమణ- గానం బాబా ప్రేమికుల్ని అలరిస్తుంది. రమణ స్వయంగా రాసి గానం చేసిన పాటల సంఖ్య ఏడుపదులు దాటతాయి. అన్నింటిలోనించి కేవలం ఎనిమిది పాటలు ఎంపిక చేసుకుని ఇటీవల ఒక ఆడియో ఆల్బం రూపొందించారు. ఆడియో ఆల్బంల రూపకర్త- మెహెర్‌బాబా మూవింగ్ మీడియా ప్రతినిధి, సుధాకర్ భార్గవ్ నేతృత్వంలో ఈ పాటల ఆడియో సిడీలు త్వరలో విడుదల కానున్నాయి.

మధురమైన పాటల ఎంపికకు తోడు- చక్కని ఆధునిక రికార్డింగ్, సాంకేతిక వాయిద్య సహకారం సమకూర్చడంలో సుధాకర్ భార్గవ్ అందవేసినచెయ్యని ఆయన సన్నిహితులంటారు.

సి.డి/ క్యాసెట్ వెల రూ.50/- గా నిర్ణయించామని తెలిపారు.

బాబా ప్రేమికులందరికీ ఈ క్రొత్త ఆల్బం వీనులవిందు చేయగలదని ఆశిద్దాం!!

**మరిన్ని వివరాలకు:** సుధాకర్ భార్గవ్, హైదరాబాద్ (98854-00028)ను సంప్రదించగలరు.

# విజయవాడలో సహవాస్

మా ప్రతినిధి, సంచారి

మెహెర్‌బాబా ప్రేమికులు శ్రీ ఇ.లక్ష్మీనాధరావ్, రిటైర్డు ప్రిన్స్‌పాల్, భీమవరం కళాశాల 1962 నవంబరులో ప్రాక్, పశ్చిమ సమావేశంలో ప్రియతమ మెహెర్‌బాబాను దర్శించుకున్నారు.

ఐతే, నేడు ఇ.లక్ష్మీనాధరావ్ మన మధ్యన లేరు.

ఆయన సంతానం, ఉన్నత విద్యావంతులైన వారి కుమారులు, కుమార్తెలు, మనుమలు- మనుమరాళ్ళు ఆయన జ్ఞాపకార్ధం విజయవాడలో ప్రత్యేక సహవాస్ నిర్వహించారు.

దేనికైనా ఒక సందర్భం అవసరం కదా!!

లక్ష్మీనాధరావ్‌గారు అవతారుడ్ని దర్శించుకుని నవంబర్ 2008 నాటికి 46 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ కార్యక్రమం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బాబా ప్రేమిక కుటుంబీకుల సమక్షంలో ఎంతో వేడుకగా - ఘనంగా జరిపారు.

డా॥ ఇ.ఎస్.ప్రభాకర్ విచ్చేసిన ప్రేమికులనందర్నీ సాదరంగా ఆహ్వానించారు. మెహెర్‌ప్రసన్న - పెద్దాయన మనుమడు- కార్యక్రమాన్ని కడు సమర్ధవంతంగా నిర్వహించారు. మనుమడు- తన తాతగారి మధుర స్మృతులు జ్ఞప్తికి చేసుకుంటూ - తాతగారు ఆధ్యాత్మిక చింతనలో ఎక్కువగా వుండేవారు. ఆయన సన్యసించాలనే ఆలోచనలకు మా అమ్మమ్మ అడ్డుపుల్ల వేసిందని ఛలోక్తిగా అన్నారు. రామకృష్ణ పరమహంస, తదితర ఆధ్యాత్మిక గురువులను ఎందరినో సేవించిన లక్ష్మీనాధరావుగారు తొలిసారిగా తన మిత్రుడు శ్రీమన్నారాయణ అనే లెక్చరర్ ద్వారా మెహెర్‌బాబా గురించి తెలుసుకున్నారు.

ఆ తర్వాత East West gathering కు హాజరయ్యారు. ఆ దర్శన సమయంలో బాబా తీక్షణంగా ఆయన కన్నుల్లోకి చూసినట్లు ఆయనకు అన్పించింది. ఆ అనుభూతిని వర్ణించలేనని తమతో లక్ష్మీనాధరావు తరచు చెప్పేవారని మెహెర్ ప్రసన్న అన్నారు.

ఆ అనుభూతి వర్ణనాతీతమని, అవతారుని ఆ దివ్య తేజస్సు మరువరానిదనేవారు. తానెవరికోసం ఇంతకాలం పరితపించానో - వారి జాడ తెలిసిందని భావించానన్నారని తాతగారు మాతో పలు సందర్భాల్లో అన్నారన్నారు. ఆనాటి నుండీ బాబా సాహిత్యం,





ఆయన సందేశాలు ఆచరించడం ఆయనకు ఒక అలవాటయిందని మెహెర్‌ప్రసన్న అన్నారు. మా తండ్రిగారికి బాబా ప్రార్ధనలు పఠించమని మా తాత ఇచ్చారు. వారి నమ్మకం ఎలా వున్నా మొక్కుబడిగా చేశేవారని చెప్పొచ్చు. మా అమ్మ 'కాన్పు' సమయంలో ఏదో తెలియని బాధను ఎదుర్కొంది. అది చూసి తట్టుకోలేని తాతగారు బాబాకు ఉన్నవిషయాన్ని తెలియజేస్తూ టెలిగ్రాం ఒకటి పంపారు. అమ్మకు 'కాన్పు' అయితే అయింది కానీ, బిడ్డ-తల్లీ క్రిటికల్‌గా ఉన్నారని వైద్యులు చెప్పారు. ఈ పరిస్థితుల్లో బాబా దగ్గర్నుంచి ఒక తంతి వచ్చింది.

"My loving blessings to new born child and mother - Meher Baba

ఆ టెలిగ్రాంని మా తాతగారు మా నాన్నకు అందజేశారు. అందరూ ధైర్యం కూడదీసుకున్నారు. నాలుగు రోజుల తర్వాత పరిస్థితి చక్కబడింది. తల్లీ-బిడ్డ పూర్తిగా క్షేమంగా వున్నారని డాక్టర్లు ప్రకటించారని అంటూ- మెహెర్‌ప్రసన్న Do you know who is the new born child? అని సభికుల్ని ప్రశ్నించాడు.

**ఆ పిల్లవాడిని నేనే అనీ ఉద్వేగంగా జవాబిచ్చాడు.** ఇలా లక్ష్మీనాధరావు గారి కుటుంబీకుల అనుభవాలు అనేకం వున్నాయని, వాటిని అందరితో పాలు పంచుకోవడానికే ఈ సహవాస్ ఏర్పాటు ఉద్దేశ్యం అని మెహెర్ ప్రసన్న అన్నారు.

శ్రీమతి గీతా జయరాం, బెంగుళూరు, లక్ష్మీనాధరావుగారి కుమార్తె. ఇటీవల ఆమె- అవతారుడు **హూమా** కలంపేరుతో రాసిన ఘజల్సును మూడు సిడిలను రూపొందించారు. ఈ ఘజల్సును ప్రముఖ గాయకులు **రమేష్ ఛాధా** గానం చేశారు.

ప్రముఖ గాయకులు, శ్రీ శ్రీనివాసరావు, శ్రీకాకుళం, ఆయన స్వీయరచనలో వెలువడిన పాటలతో మధురంగా ఉపన్యసించారు.

రమేష్ ఛాడా- హూమా గీతాలు, ఘజల్సు ఆలాపించారు. బాబా పాటలు కొన్నింటని కర్నాటక సంగీత బాణిలో పాడారు. డా॥ రవి మెహెర్, డా॥ మహేశ్వర్, డా॥ మెహెర్ గౌతమ్‌లు తమ తాతగారి గురించి అవతారునితో గల తమ అనుభవాలు గురించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా హాజరైన బి.రామకృష్ణయ్య మాట్లాడుతూ నేటి బాబా భక్తకోటి అవతారుడు నాటిన ప్రేమబీజాలు అని వివరించారు. బాబా ఇచ్చిన సందేశాలు ప్రతి ఒక్కరూ ఆచరించడానికి ప్రయత్నించాలని రామక్రిష్ణయ్య అన్నారు. మెహెర్ బాబా నామవ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషిచేయ్యాలన్నారు. మెహెర్‌బాబా నామం మీ మిత్రులకు తెలియజేయండి. ఆ నామం వారి హృదయాలకు తాకే విషయం మెహెర్‌బాబా చూసుకుంటారు. అది వారి వారి జన్మ జన్మల సంస్కారాలపై ఆధారపడి వుంటుందని కీ॥ శే॥ లక్ష్మీనాధరావు తరచు చెప్పేవారంటూ, ఈ మాటల్లో నిజమెంతో వుందని ఆయనన్నారు.

మెహెర్‌బాబా నవంబర్ 2008



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

జూలై 8వ తేదీన కె.జె.దస్తూర్ బొంబాయి నుంచి వచ్చాడు. నెలకి వెయ్యి రూపాయల జీతం ఇస్తే, ఆర్నెల్లపాటు మెహెరాబాద్‌లో పని చేస్తానన్నాడు. బాబా సరే నీ ఇష్టం అన్నారు. రెండువందల రూపాయలు అడ్వాన్సుగా ఇప్పించారు. దస్తూర్ మళ్ళీ బొంబాయికి వెళ్ళి, మూడు రోజుల తర్వాత వచ్చాడు. ఆవేళ 11వ తేదీ. మొహరం పండగ. పూనా నుంచి బోబో, బైలీ, బాబూ సైకిల్‌వాలా కూడా వచ్చారు. బాబాజాన్ శుశ్రూషకి పంపిన కుర్రసాధువు తిరిగి వచ్చాడు. వెంట గోపాల స్వామిని తీసుకు వచ్చాడు. ఆవేళ ఖాన్ సాహెబ్ కూడా మెహెరాబాద్‌కి వచ్చారు.

మర్నాడు అంటే 12వ తేదిన క్రికెట్ బ్యాటులు, బంతులు తీసుకొని, ఘనీ దిగాడు. స్కూలు పిల్లలకి పరిష్యన్ పాఠాలు చెప్పమన్నారుబాబా. అతనుసరేనన్నాడు.

మెహెరాబాద్‌లో స్కూలు, ఆశ్రమం, ఆస్పత్రి -ఇలా ఎన్నో సంస్థల్ని బాబావారు నడుపుతున్నారు కదా. వాటి ప్రాధాన్యత ఏమిటి అన్న పశ్నకి బాబావారే స్వయంగా జవాబు చెప్పారావాళ.

మెహెరాబాద్‌లో తాను నిర్వహిస్తున్న పనిని రకరకాల కాల్వలు త్రవ్వటంతో పోల్చారు. ఈ కాల్వల గట్లపై సాధ్యమైనంతమందిని కుర్చో పెడుతున్నాను. ఎందుకో తెలుసా? ఆధ్యాత్మిక వరదలతో నదులు పొంగుతాయి త్వరలో. నది వొడ్డున కూర్చున్నారు కాబట్టి వీరందర్కీ దైవీకృప చేతికి అందేటంత దూరంలో ప్రవహిస్తుంది. ఆ కృపలో వీరంతా చరితార్థులు కావచ్చు అన్నారు. మండలివారిని భగవంతుని కృపకి అర్హులుగా ఎలా తీర్చిదిద్దుతున్నదీ బాబా జూలై 13వ తేదీన వివరించారు. ఫామిలీ క్వార్టర్లలో కూర్చొనప్పుడు చెప్పారు ఆసంగతి.

మండలి వారి కోసం, నేను చేస్తున్న పని చాలా వరకూ పూర్తయింది. ఏదో కొంచెం మిగిలింది. ఆ బాకీ పనికూడా పూర్తయ్యాక నేను ఐరోపా వెడ్తాను. అక్కడినుంచి అమెరికా వెళ్ళి వస్తాను అని చెప్పారు.

నా ప్రవచనాలు అందరికీ చెప్పను. ఆధ్యాత్మిక ధ్యాసలో మునిగిన ఏ కొద్ది మందికో చెప్తాను. ప్రవచనాలు నలుగురికీ చెప్పకపోయినంత మాత్రాన నా వన్నె తగ్గదు.



మహత్తులతో ప్రజల్ని ఆకర్షిస్తాను. ప్రజలు తండోప తండాలుగా వచ్చి పడ్తారు. మంట చుట్టూ పురుగుల చేరవు అలా. నా మహత్యాలు ప్రాభవానికి ప్రజలు గుంపులు గుంపులుగా వస్తారు. అని బాబా వారు పెర్కొన్నారు.

జూలై 17వ తేదీన బైలీ వచ్చాడు . వెంట చిన్నప్పటి నేస్తాన్ని తీసుకువచ్చాడు. అతగాడు దిన్‌షా మేర్వాన్ ఇరానీ కొడుకు. పూనాలో బాగా డబ్బున్న కుటుంబం. జొరాస్ట్రియను మతస్తులు వాళ్ళు. ఈమధ్యనే భార్యతో సహా వచ్చి బాబా దర్శనం చేసితరించాడు. మెహెరాబాద్‌లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలని కళ్ళారా చూశాడు. బాబా స్కులు పిల్లలు వేసిన వో నాటకానికి డబ్బు సహాయం చేశాడు.

ఆవేళ ఘనీ తెచ్చిన క్రికెట్టు బ్యాటులకీ, బంతులకీ గిరాకీ వచ్చింది. మెహెరాబాద్ స్కూలు పిల్లలు, నగర్ టీమ్‌తో క్రికెట్టు ఆడారు. రెండు టీమ్‌లు సరదగా ఆడాయి. మ్యాచ్ అయ్యాక, స్కూలుకి తెప్పించిన కొత్త ఫర్నిచర్‌ని సర్దారు. ఆ పని చెస్తున్నంత సేపు బాబా అక్కడే వుండి ఎలా సర్దాలోచెప్పారు. ప్రతి తరగతి గదిలోనూ టీచరుకోసం వో బల్ల, కుర్చీ వేశారు. పుస్తకాలు పెట్టడానికని పెద్ద చెక్క పెట్టెని పెట్టారు. స్టాండ్ పై నల్ల బల్లని అమర్చారు. పిల్లల సంఖ్యని బట్టి, బెంచీలు, డెస్కులు వేశారు. స్కూలుకి సున్నం వేయించారు. దాంతో క్లాసు రూమ్‌లకి కొత్తదనం వచ్చింది. బాబా సంతోషించారు.

పరిష్యాలో కూడా రొట్టెలు తింటారు. కానీ అవి మన చపాతీలు మాదిరిగా పలచగా వుండవు. చాలా దళసరిగా నాన్ మాదిరిగా వుంటాయి. పరిష్యానుంచి వచ్చిన పిల్లలకి ఇక్కడి తిండి సరిపోదుకదా. అందుకని పరిష్యన్ చపాతీలు చేయడానికని ఇటుకల పొయ్యి కట్టించారు. ఈ పొయ్యి జూలై 18కి రెడీ అయింది. అవేళ అందరికీ పరిష్యన్ రొట్టెలు పెట్టారు.

ఆ 'విందు' అయ్యాక బాబా కొన్ని ఆధ్యాత్మిక సంగతులు చెప్పారు. విధాత సృష్టితో సద్గురువులు ఎప్పుడో కానీ కలగజేసుకోరు. వాళ్ళు కలుగ చేసుకోకుడదని కాదు, కానీ సృష్టి జోలికి వెళ్ళరు సాధారణంగా. తన మండలి విషయంలో తప్ప ఇతర విషయాలకి దూరంగా ఆమకి అంటనట్లు వుంటారు.

నా మండలి పని అంటారా, ఏడాదిలోగా పూర్తి చేస్తాను. ఆ పని పూర్తయ్యాక మాట్లాడుతాను. మండలి వారిని సుశిక్షతులుగా తీర్చి దిద్దడం చాలా అవసరం. ఇదొక ముఖ్యమైనపని. నేను పడుతున్న రకరకాల బాధలు అన్నీ మండలి వారికోసమే. ఈ పని ఎంతో ఉత్కృష్టమైనది. చనిపోయిన వారిని లేచి కూర్చోపెట్టడం గొప్ప మహత్తు కావచ్చు కానీ మండలి వారి కోసం నే చేస్తున్న పని ముందు ఎందుకూ పనికిరాదు. నేను మళ్ళీ మాట్లాడే సరికి ఇక్కడి ఆశ్రమంలో అన్ని ఏర్పాట్లు పూర్తికావాలి. నేనా ప్రయత్నంలోనే వున్నాను అని వివరించారు.

జూలై 20వ తేదీన పునానుంచి బెహ్రాం, చిన్న ఆదీ, మణి, మొమో వచ్చారు. చిన్న ఆదీని బాబా మెహెరాబాద్‌లో వుండి చదువుకోమన్నారు. ఈ మాటలకి ఖంగుతిన్నాడు. అమ్మో పూనావదిలి పెట్టిరావటమే? అక్కడి నా స్నేహితులు ఏమయిపోతారు నేనిక్కడికి వస్తే. అయినా ఇక్కడ బ్రతకడం కష్టం బాబూ, అనుకొన్నాడు. రఫీమని మనసులో మాట చెప్పేశాడు. 'పూనాలో మా స్కూలు బలే బాగుంటుంది. అది వదిలిపెట్టి పాడుపడ్డట్టుండే ఈ వూరికి నేను రానంటే రాను బాబూ, అన్నాడు.

బాబా చాలా తీక్షణంగా చూశారు. చిన్న ఆదీ వెంటనే పరుగెత్తాడు. బాబా అతని వెనకాతల వెళ్ళి పట్టు కొన్నారు. చెంప చెళ్ళు మనిపించారు. నువ్వు నా తమ్ముడివి. కాబట్టి అందరికంటే ముందే ఇక్కడికి స్కూల్లో నువ్వుచేరాల్సింది నువ్వు అలా చేయకుండా పారిపోతే, లోకం ఏమనుకొంటుంది? ఇక్కడ మేము ఎలా పాఠాలు చెప్తామో నీకు తెలియదు. మా స్కూల్లో చెప్పే చదువు ఇంకెక్కడా దొరకదు. ప్రపంచంలో మరెక్కడా ఇంతటి గొప్ప చదువు చెప్పరూ ఇక్కడ చదువు కొంటున్న పిల్లలు ఎంతో అదృష్టవంతులో అనాలి, అని ఎన్నో రకాలుగా నచ్చచెప్పి, చిన్న ఆదీని వొప్పించారు. జూలై 24న స్కూల్లో చేర్చుకొన్నారు. అప్పటికి అతనికి 13 ఏళ్ళు. బెహ్రాంకి 19 ఏళ్ళు. అతన్ని బువా సాహెబ్‌కి అసిస్టెంట్‌గా పని చేయమన్నారు. అలా ఆ ప్రకారంగా బాబా ముగ్గురు తమ్ముళ్ళు జాల్, బెహ్రాం, చిన్న ఆదీ– మెహెరాబాద్‌లో బాబా దగ్గర వుండిపోయారు. మణి చిన్నపిల్ల. ఇంకా పట్టుమని తొమ్మిదేళ్ళులేవు. అందుకని అమ్మ, నాన్నల దగ్గర పూనాలోనే వుండు, తరచు వస్తూ పోతూ వుండు అని బాబా అన్నారు. బోబో కూడా అడపాదడపా మెహెరాబాద్‌కి వస్తున్నాడు. ఇంటి దగ్గర వున్నప్పుడు భగవన్నామ జపం చేస్తున్నాడు. బాబా ఫోటోముందు నిలబడి మనస్సులోనే ప్రార్థన చేస్తున్నాడు. పెసూని పంపమంటూ అతని తండ్రి వచ్చారొకరోజున. నేను పెద్ద వాడినయ్యాను. ఏదో కొత్త వ్యాపారం చేయాలని కూడా వుంది. పెసూ కనుక ఇంటికి వస్తే, నాకు కాస్తంత వూపిరి సలుపుకున్నట్లు అవుతుంది. అని బాబాకి విన్నవించాడు. అయితే పెసూకి మెహెరాబాద్ వదిలిపెట్టాలని లేదు. "ఫరవాలేదు. నాన్నతో పాటు వెళ్ళు. నువ్వు వెళ్ళేది బొంబాయికే





కదా. అది పెద్ద దూరం కాదు. నాన్నకి నచ్చచెప్పు. ఆయన్ని వొప్పించాక తిరిగి రా, అని బాబా పెసూకి హితవు చెప్పారు. ఆవేళ తేదీ జూలై 22.

నగర్‌లో రుస్తుం, వాళ్ళ నాన్న ఖాన్ సాహెబ్ గారి వ్యాపారాల్లో చేదోడు వాదోడుగా వుంటున్నాడు. ఈ మధ్యనే వాళ్ళు కొత్తగా కార్ల రిపేర్ల పని చేపట్టారు. రేడియోలు అమ్మే పని కూడా తీసుకొన్నారు. వాళ్ళ రేడియో దుకాణాన్ని జూలై 23న తెరిచారు. ఆవేళ పాద్రినీ, ఘనినీ రుస్తుం నగర్ తీసుకువెళ్ళారు.

జూలై 24వ తేదీన మెహెర్జీకర్ కారియా మెహెరాబాద్‌కి మళ్ళీ వచ్చాడు. బాబా పట్ల బాగా ఆకర్షితుడయ్యాడు. ఐతే బాబా అతన్ని వెంటనే బొంబాయి వాపసు వెళ్ళమన్నారు. "చేస్తున్న వుద్యోగం మానకు. కాలేజీ పరీక్షలు దగ్గర పడ్తున్నాయి కదా! బాగా చదువుకో, అని చెప్పారు.

పిల్లల కోసం మెహెరాశ్రమాన్ని బాబావారు తెరిచిన సంగతి పాఠకులకి గుర్తుంది కదా. మెహెరాశ్రమంలో ఎవరు చేరినా ఐదేళ్ళ పాటు అక్కడే వుండాలి. ఇది బాబా వారి నియమం. ఏమాత్రం ఉల్లంఘించకూడదు. అలా యిష్టమైతేనే, మీ పిల్లల్ని చేర్పించమని బాబా వారు స్పష్టంచేశారు. ఐనా ఐదేళ్ళు ఎందుకుట? వో ఏడాదో రెండేళ్ళో సరిపోదా? అని ఎవరైనా అడగవచ్చు. మెహెరాశ్రమపిల్లలతో అనండి. బాబా వారు తలపెట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమం వొక్క రోజులో పూర్తికాదు. ఎట్టి అడ్డంకులు లేకుండా, సాఫీగా పూర్తి కావాలంటే ఐదేళ్ళ పాటు పిల్లలు మెహెరాశ్రమంలో బాబా దగ్గర వుండి తీరాల్సిందే. ఐతే ఈ సంగతి ఎంత మందికి అర్థమవుతుంది? ఏమాటకామాట చెప్పుకోవాలి, మెహెరాశ్రమంలో పిల్లల్ని చేర్పించామన్న సంబరమే తప్ప, అక్కడి నియమ నిబంధనలని తూచా తప్పకుండా పాటించాలన్న ధ్యాస ఎంతమందికి వుంటుంది చెప్పండి.

ఆశ్రమం తెరిచిన నెలరోజులకే ఈ సంగతి అందరికీ తెలిసి వచ్చింది. జూలై 30వ తేదీన వో ముస్లిమ్ పెద్ద మనిషి, నా కొడుకుల్ని తీసుకుపోతానంటూ వచ్చాడు. ఎందుకయ్యా అంత తొందర, ఏమయిందీ అని అడిగితే, మనసులో మాట చల్లగా చెప్పాడు. ఇక్కడ ఆశ్రమంలో పెట్టే తిండి ఏమీ బాగా లేదు అన్నాడు. నా పిల్లలు తినటానికి అవసరమైన దినుసులు నేను పంపిస్తాను. అలా వొప్పుకొంటే సరి. లేక పోతే, నా పిల్లల్ని తీసుకుపోతాను అన్నాడాయన. బాబాకి కోపంవచ్చింది. మెహెరాశ్రమంలో అందరూ సమానమే. వొకరు ఎక్కువ, మరొకరు తక్కువ అన్న ప్రసక్తే లేదు. అందరూ వొకే రకంగా వుండాలి. పెట్టింది తినాలి తప్ప మాకంటూ ప్రత్యేక వంటకాలు కావాలని అడగకూడదు.

మరి ఈ సంగతి ఆ పెద్దమనిషికి తెలీదా? తెలుసు! అయినా ఏం ప్రయోజనం. తన పిల్లల పై మమకారంతో వాళ్ళు ఎక్కడ కష్టపడిపోతున్నారో అనుకొన్నాడాయన.

"సరే అయితే, నీ పిల్లల్ని వెనక్కి తీసుకువెళ్ళు", అని బాబా స్పష్టంచేశారు. పిల్లలకి అయితే బాబా దగ్గరే వుండాలని వుంది. ఇంటికి వెళ్ళాలని లేదు. దుఃఖం పొంగి వచ్చింది. బాబా వాళ్ళని సముదాయించారు. ప్రస్తుతానికి ఇంటికి వెళ్ళండి ఇంటికి వెళ్ళాక నాన్నకి మీ మనసులో మాట చెప్పండి. మెహెరాశ్రమంలో అందరి పిల్లల మాదిరిగా వుంటాము. మాకంటూ విడిగా ఏర్పాట్లు వద్దని నాన్నకి నచ్చచెప్పండి. ఒప్పించి తిరిగిరండి" అని బాబా వాళ్ళకి సర్దిచెప్పారు. వాళ్ళు సరేనన్నారు. తండ్రితో వెళ్ళిపోయారు.

ఇలా పిల్లల్ని వెనక్కి పంపించటం తనకు సుతరామూ ఇష్టముండదని బాబా చెప్పారు. మాట నిలబెట్టుకోని వాళ్ళుఎవరన్నా నాకు చాలా అసహ్యమన్నారు.

నేనోనిర్ణయానికి వచ్చాను. ఇహపైన మొఘలు వంశీకులు పిల్లల్ని మెహెరాశ్రమంలో చేర్చుకోను. ఎందుకో తెలుసా? ఈ మొఘలు పెద్దలు అన్నమాటనిలబెట్టుకోలేరు. అని బాబా మండలి వారికి చెప్పారు. మొఘలు వంశీకులు అంటే ముస్లింలని వేరే చెప్పాలా. మొఘలు చక్రవర్తులు భారతదేశాన్ని పరిపాలించారు కదా. అందుకని బాబా అలా అని వుండాలి.

**అలా అనటంలో వ్యంగ్యం లేకపోలేదు.**

**ఒకసారి అమరతిథి అయ్యాక, మెహెరాజాద్‌కి ఈ అనువాదకుడు కుటుంబ సమేతంగా వెళ్ళాడు. అప్పుడు ఏరుచ్ ఏమన్నారో తెలుసా? "మీ ఢిల్లీ వాళ్ళంతా ఢిల్లీ సుల్తానులమనుకొంటారు. అమరతిథి సమయంలో మెహెరాజాద్‌కి వెళ్ళకూడదన్న కఠిన నియమం పెట్టాము. అయినా పట్టించుకోకుండా వచ్చారు. ఢిల్లీ సుల్తానులు కదా మీరు", అంటూ ఏరుచ్ చురకలు వేశారు.**

సరే, ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకి మరోకుర్రాడు మెహెరాశ్రమంలో వుండను అన్నాడు. అతనిపేరు బనాజి కరాని. బాబా అతన్ని ఇంటికి పంపేశారు. కొన్నాళ్ళ తర్వాత అతను మళ్ళీవచ్చి మెహెరాశ్రమంలో చేరాడనుకోండి. అదివేరే సంగతి.

ఆగస్టు ఒకటవ తేదీ నుంచి స్కూలు టైమ్‌ని కొంచెం మార్చారు. ఏడుంబావుకల్లా క్లాసులు మొదలు కావాలన్నారు. పన్నెండుంబావుకి ఆఖరి గంట కొట్టేయాలన్నారు. స్కూలు పిల్లల బాగోగులు చూడటంలో రావ్ సాహెబ్‌కి తోడుగా వుండమని కిసాన్ మాస్టర్ని బాబా ఆదేశించారు. అతను భార్య పిల్లలతో ఐదవ తేదిన మెహెరాబాద్‌కి మకాం మార్చాడు.

ఆదివారం (ఏడవ తేదీన), పాద్రి తల్లి ఫ్రీనీమాసి మెహెరాబాద్ వచ్చారు.





కల్నల్ ఇరానీ హోఘాతుకుం చేశాడని బాబాకి చెప్పారామె.

చిన్న తమ్ముడు రుస్తుంను పిచ్చాస్పత్రికి పంపాడన్నారు. బాధపడకని ఆమెను బాబా వోదార్చారు. "రుస్తుంకు మానసిక వ్యాధి ఏమీ లేదు కానీ పిచ్చాస్పత్రిలో పడేస్తే నిజంగా, పిచ్చెక్కుతుంది", అన్నారు. రుస్తుంని అందరూ రూసీ అని పిలుస్తారు.

దిన్షా మేర్వాన్‌కి ఉత్తరంరాయండి. తన పలుకుబడి వుపయోగించి రూసని విడిపించమని చెప్పండి" అని బాబా మండలివారిని ఆదేశించారు. పాద్రీ సోదరుని పేరుకూడా రూసీయే. అతను బాబా కలిసి చదువుకొన్నారు. ప్రస్తుతం ఈ రూసీ అమెరికాలో వుంటున్నాడు. నా స్నేహితడెలావున్నాడని ఫ్రీనీని బాబా అడిగారు. ఈ ఉభయకుశలోపరితో ఆమె మనస్సు తేలిక పడింది. బాబా ప్రవచనాలని మా పత్రికల్లో ప్రచురిస్తామంటూ కొందరు ముందుకువచ్చారు. దీనిపై బాబా ఇలా స్పందించారు.

"నా ప్రవచనాలు, ప్రసంగాలు వ్రాసు కోవాలన్న వారు వాటిని సంక్షిప్తంగా పత్రికల్లో వేయాలనుకొన్నవారు ఇక్కడ మెహెరాబాద్‌లో నా దగ్గరే వుంటే బాగుటుంది. ఎందుకంటే నా ఉవాచలిని, అనుమానాలు తీర్చుకుని తప్పులు లేకుండా వ్రాయగలుగుతారు. అందుకనే, నా ప్రసంగాలని, ప్రవచనాలనీ, అడపాదడపా చెప్పే వివరణలనీ గ్రందస్థం చేయడానికి, ఎడిట్ చేయడానికీ ఎక్కడో దూరంలో వున్న వాళ్ళకి పంపడం సబబుకాదు. కె.జె.దస్తూర్ సంగతి తీసుకోండి. ఆ మధ్య ఇక్కడికి వచ్చాడు. నేను చెప్పిన కొన్ని వివరాలను విన్నాడు. వ్రాసుకొన్నాడు. తన వూరు వెళ్ళాక, నా మాటల్ని తన భాషలో పుస్తకరూపం చేశాడు. ఆ పుస్తకం అంతా గందరగోళంగా వుంది. నా ఉవాచలని రచయితలు ఎవరైనా తమదైన శైలిలో మరింత పదునుగా రాయవచ్చు. తప్పులేదు. కానీ నా మాటల మూల భావాన్ని గాలికివదిలేయకూడదు. అంత చక్కని రచయిత త్వరలోనే వస్తాడు. ఇలా అని దస్తూర్ బాగా రాయడనికాదు. అతను చక్కగా వ్రాస్తాడు. కానీ వ్రాసే పద్ధతి అంత బాగా వుండదు. కొంతమందికి అతని ధోరణి మనస్సు నొప్పిస్తుంది" అని బాబా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తన "రహస్య" గ్రంథం గురించి బాబా ప్రస్తావించారు.

ఆ పుస్తకాన్ని ఎవరూ చూడలేదు. అసలు ఇప్పటివరకు బాబా వారు ఎవర్నయినా ఆ పుస్తకాన్ని చూడనిస్తే కదా!

"నేను రాసిన పుస్తకం వుందే, అది చాలా పెద్దపుస్తకం. ముందుతరాల్లో అన్ని కులాలు, మతాలు వారు ఆ పుస్తకాన్ని కళ్ళకద్దుకొని, పారాయణ చేస్తారు. ఆ పుస్తకం

రాశాక మళ్ళీ కలం పట్టలేదు. అందువల్లనే దాని విలువ, శక్తి, మరింత ద్విగుణీకృతమైంది. వేదాలు, బైబిలు, ఖురాను, అవెస్థా అన్నీ ఇహ నా పుస్తకమే ... ముందుతరాలవారికి అని బాబా శెలవిచ్చారు. *(సశేషం)*

# బాటసారులు

ఆ దీక్షరోజులలో కూడా ప్రతి దినము ఆయన చట్టిబాబాను స్నానం చేయించేరు. చట్టిబాబా గదిలోని కిటికీలకు కాగితాలు అంటించమని బాబా ఆజ్ఞాపించిరి. రెండు రోజులు చట్టిబాబా "ఆయన (బాబా) తినడంలేదు. నేనూ మానేస్తాను" అని చెప్పి భోజనం జేయలేదు. చట్టిబాబా ఒక రోజున "ఇప్పుడు మార్గానికి ఆవరోధం కలిగింది. నేనింక వెళ్ళలేను." అని అన్నారు.

సుమారు ఒక నెల తరువాత అజ్మీరులో– అది తరువాత వెళ్ళిన స్థలం– బస ఏర్పాటు చాలా ఇబ్బందికరంగా ఉండుటకుతోడు వాతావరణ పరిస్థితి దుర్భరంగా ఏర్పడుటచేత, చట్టిబాబాయొద్ద పరిచారకుడుగా నియోగింపబడిన కృష్ణుడనే సేవకుడు ఇక నక్కడ ఉండలేక వెళ్ళిపోడానికి ఉద్యుక్తుడైనట్లు కనుపించెను. చట్టిబాబా వానిని ఈ విధంగా నెమ్మదిగా మందలించెను. "నీవు వెళ్ళిపోదామని అనుకుంటున్నావు కదూ? దాని వల్ల ప్రయోజనమేమిటి? ఎక్కడికి వెడతావు? ప్రపంచమంతా బాబా ఆధీనంలోనే ఉందే, వెఱ్ఱివాడా! ఆయనను ఇప్పుడే సేవించు, ఆయన మహాసముద్రము. ముందు ముందు ఒక రోజున తండోపతండాలుగా ప్రజలు ఆయనదర్శనంకోసం ఎగపడతారు. అప్పుడు నీకు ఆయనను కలియుటకు అవకాశం రాదు సుమా! అందువలన నీ వీ యదనును తీసికో"

అప్పటినుండియు చట్టిబాబాకు తన స్వగృహమువలెనుండెడి వాతావరణమునకు వెళ్ళిపోవలననెడి కాంక్షయధికమయ్యెను. అజ్మీరులో ఉన్నప్పుడు కొన్ని వారాల తరువాత మెహెరాబాద్‌లోను, ఈ కోరిక పదే పదే వెలిబుచ్చెడివాడు.

బాబా, వారి మండలితో సహా సెప్టెంబరు 1941లో పంచగని చేరేవరకు ఆమూహూర్తం వాయిదాపడినది. ఈ ప్రదేశములో ఏదో అంత పరిణామమునవలన బాబాకు చట్టిబాబాకు ఉన్నటువంటి సన్నిహిత సాంగత్యమునకు విచ్ఛేదము కలిగినది. ఒక రోజున అతనికి కోపమువచ్చి ఆ యింటి చుట్టుననున్న గిరి శిఖరములమీదికి వెళ్ళుటకు బయలుదేరెను. అతని వెంటవచ్చువారితో తాను వెళ్ళితీరవలెనని చెప్పెను.

అనేకవిధాల బ్రతిమాలుకొనగా ఒక వారము దినములు ఉండుటకంగీకరించెను. సరిగా ఎనిమిదవనాడు సాయంకాలము 'వై'యను ఊరునకుబోవు కొండ వెంబడినున్న





రోడ్డుమీద మూడు మైళ్ళ దూరమునరకు నడచిపోయెను. మండలిలో కొందరు ఒక టాక్సీలో అతనివెనుక బయల్వెడలిరి. అతనిని కలిసికొని నాగపట్నం వెంటనే తీసికొని వెళ్ళెదమని వాగ్దానముచేసి ఎలాగో టాక్సీ ఎక్కించి ముందు 'వై'కి తీసికొనివెళ్ళి అటనుండి తిరిగి పంచగనికి తోడ్కొనివచ్చిరి. కాని చట్టిబాబా కారులోంచి దిగలేదు. గట్టిగా విలపించెను. బాబాతో తాను ఎంతో అలసిపోయియున్నానని తాను వెళ్ళిపోవు సమయము వచ్చినదని చెప్పెను. అప్పుడు బాబా ఆహారము తెప్పించి కారులోనే స్వయముగా చట్టిబాబాకు తినిపించెను. ఇంతలో బైదుల్, కృష్ణుడు వారి బిచాణాలను కట్టుకొని నాగపట్నం ప్రయాణమునకు వెంటనే ఆయత్తమైరి.

అంతటితో దాదాపు రెండు సంవత్సరముల సన్నిహితస్నేహమునకు వీడ్కోలు కలిగెను. కారు కదిలి వెళ్ళిన తరువాత లేచిన దుమ్ము దిగబడిన వారి హృదయమలను దుమ్మువలె ఆవరించినది. ఇన్నినాళ్ళు ఎంతగానో ప్రేమించిన వృద్ధుడు వారల విడిచి చనెను. వారి జీవితములనుండి తిరిగి నింపుటకు వీలులేనిదేదో వెడలి పోయినట్లు భావించిరి. బాబా ఈ వియోగమునకు ఎంతగా కుందుదురోయని తలపోసిరి.

## కరీమ్‌బాబా

"ఏ దూరపు లోతులలో– ఆకాశములో వెలిగెనో జ్యోతి, నీ – లోచనాలతో"

***– విలియమ్ బ్లేక్ (1757–1827)***

ఆరవ భూమికలోనున్న ఈ గొప్ప మజ్జుబ్ వంటి జలాలి మస్తును ఒక్కసారి చూచినవారు ఇంక మరచిపోజాలరు. ఏమనగా కరీమ్‌బాబా యొక్క తేజోవంతమైన ముఖవర్చస్సు సంపూర్ణ ప్రకాశమానములయిన అతని నేత్రముల శోభ అతని సాన్నిధ్యములో ఎటువంటి మందుడినయినను తీవ్రముగా చలింపజేయును. ఏదో చిత్రముగా అతిశయోక్తిగా వర్ణించుటకు నేను వ్రాయుటలేదు. మండలివారు అతనిని వ్యాఘ్రపురుషడని పిలుచుచుందురు. ఎందుకనగా బెబ్బులివలె చూచినవారిని భయ భ్రాంతులుగా ఆశ్చర్యన్వితులుగా చేయగలశక్తి నిజముగా అతడు కలిగియుండెను. అదేమిపాపమో అతనిచిత్రమునందు మాత్రము ఈ గుణము ద్యోతకమగుటలేదు. ఫోటోగ్రాఫ్ తీయునపుడు అతడు తన తలను కదిలించెను. ఫోటో తయారుచేయుట యందు ఎంత ప్రయత్నించినను అతని చూపులలోని అనిర్వచనీయమైన ఆ కాంతి ప్రతిఫలించలేదు. అయితే చకితులను గావించు అతని గుణమును అసలు ఫోటోలో ప్రతిబింబింపజేయుటకు వీలుపడదనుకొందును. *(సశేషం)*

# అనంతపురం సెంటర్ పునః ప్రారంభోత్సవం

**-సంచారి**

అనంతపురం జిల్లా కేంద్రంలో అవతారుని బాబా సెంటర్ అక్టోబర్ 24న శుక్రవారం ఉ.8.15 నిముషాలకు వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నుండి శ్రీ బి.రామక్రిష్ణయ్య, పియస్.కె.శర్మ, ఎన్.మహేశ్వరరావులు హాజరయ్యారు. అనంతపురం పట్టణంలోని కొవ్వూరు నగర్‌లో బాబా సెంటర్ ప్రారంభించారు. గతంలో చాలా సంవత్సరాలు శ్రీ పి.ఎస్.కె.శర్మ గారింట్లో బాబా కేంద్రం నిర్వహించారు. కాగా శ్రీ శర్మ అనంతపురం నుంచి కర్నూలు బదిలీ కావడంతో క్రొత్తగా నేడు పునః ప్రారంభించినట్లైంది.

అదే రోజున సాయంత్రం 4 గంటల నుండి బాబా చిత్రపటంతో పురవీధుల గుండా-స్థానిక గీతామందిరం వరకూ నగర సంకీర్తన కార్యక్రమం సుమారు ఒకటిన్నర గంటపాటు 4 కి.మీ. పొడవున భజన నామ సంకీర్తనాదులతో వేడుకగా జరిగింది. ఇది **'బ్రహ్మాండం'** గావుందని ముక్తసరిగా మా ప్రతినిధి స్పష్టంగా తెలియజేశారు. బాబా చిత్రపటాలు, సప్తవర్ణ పతాకాలు, అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు, పెద్దసైజు బేనర్లు, కటౌట్లు- బ్యాండ్ మేళంలతో స్త్రీ పురుషులు నృత్యం చేస్తూ- హమీర్ పూర్‌ను తలపింపచేసేలా నగర సంకీర్తన జరిగింది.

ఎందరో స్థానికులు మెహెర్‌బాబా చిత్రపటాలు అడిగి తీసుకున్నారనీ బాబా గురించి అడిగి తెలుసుకున్నారనీ బాబా ప్రేమికులు తెలిపారు. అనంతరం గీతామందిరంలో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. రిటైర్డు హెడ్మాష్టారు శ్రీ సి.సాయినాథ్‌గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మల్లిక్ బృందం (కాకినాడ) అవతారుని సంకీర్తలను ఆలాపించారు. బి.రామక్రిష్ణయ్య, పి.ఎస్.కె.శర్మ , అవతారుని సందేశాలు వినిపించారు. కాగా శ్రీమతి సుజాత (ధర్మవరం) కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసాయినాథ్ మాట్లాడుతూ తాను తొలుతగా మెహెర్‌బాబా చిత్రపటాన్ని ఒక హొటలులో చూశానని, ఆ తర్వాత పదేపదే "ఆ పటంకేసి చూస్తూ వుండాలనిపించిందన్నారు. సంస్కృతి టి.వి.ఛానల్‌లో బాబా కార్యక్రమాలు చూశానని, నేడు బాబా సాహిత్యం చదవడం మొదలెట్టినన్నారు. ఇటీవల బాబా సమాధిని మెహెరాబాద్‌లో దర్శించుకున్నన్నారు.

సెంటర్ కార్యదర్శి శ్రీ సుంకు క్రిష్ణమూర్తి, శ్రీ సుంకు బలరాం, శ్రీ ఏ. రాంకుమార్ (హిందూపురం) తదితరులు ఈ సహవాస్ కార్యక్రమాన్ని అద్యంతం ఘనంగా జరిగేలా, అనంత ప్రజలు మరచి పోలేని రీతిలో ఏర్పాటు చేశారు.





# 'కార్తీక' భజనలు

కార్తీక మాసం సందర్భంగా గుంటురుజిల్లా ముప్పాళ్ళ సెంటర్‌లో 29.10.2008 నుండి ఒక నెలరోజులు ప్రత్యేక సత్సంగ్ కార్యక్రమాలు రాత్రి 7 గంటల నుండి 8.15 వరకూ నిర్వహిస్తున్నట్లు ముప్పాళ్ళ (కాకుమాను) రాధాకృష్ణమూర్తి ఒక లేఖలో తెలిపారు.

బాబా సందేశాలు వివరించగల వక్తలుకు శ్రీ ముప్పాళ్ళ- ముప్పాళ్ళకు ప్రేమతో ఆహ్వానిస్తున్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలకు కాకుమాను రాధాకృష్ణమూర్తి, సెక్రటరీ, ఎ.ఎమ్.బి.సెంటర్ ఎ.ముప్పాళ్ళ, - 522 661, గుంటూరు జిల్లా.

# పార్వతీపురంలో సహవాస్

అవతార్ మెహెర్‌బాబా పార్వతీపురం కేంద్రం 26వ ప్రేమిక సహవాస్ 14.12.2008 (ఆదివారం)న జరుపుతున్నట్లు మంచిపల్లి శ్రీరాములు , సెంటర్ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మోగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డుపై రాసి బి. క్రిష్ణయ్య, ఫ్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది.

**ఇందుకు ఆఖరి తేది 31.12.2008గా నిర్ణయించామని శ్రీ క్రిష్ణయ్య తెలిపారు.**

# చీపురుపల్లి కేంద్రం

చీపురుపల్లి కేంద్రం నూతన కార్యవర్గం 10.10.2008న ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనదని ఒక ప్రకటనలో తెలిపారు.

**కార్యవర్గ సభ్యులు**

గౌరవాద్యక్షులు -మహంతి సోములు, అద్యక్షులు - పెద్ది మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు - కెళ్ళజగన్నాథరావు, కార్యదర్శి -గొర్లె రమణ, సహ కార్యదర్శి- అందవరపు శ్రీదేవి, కోశాధికారి - పాచిపెంట నాగభూషణరావు, కార్యవర్గ సభ్యులు- ఐ. సీతారామస్వామి, ఎన్‌నాగభూషణరావు, ఎస్. మెహెర్‌కుమారు.

13 పేజీ తరువాయి

# మెహెరాబాద్ కబుర్లు

శామ్ కేరావాలా చెప్పిన సూఫీ కథలు ఆసక్తకరంగా వుంటాయి.

జలాలుద్దీన్ రూమీ పేరు వినే వుంటారు. సద్గురువు ఆయన. ఇప్పటి ఆఫ్ఘనిస్థాన్–ఇరాన్ సరిహద్దు ప్రాంతంలో వుండేవాడు. అప్పట్లో బాగ్దాద్ నగరం మన నలంద, తక్షశిల మాదిరిగా చదువులకి పెట్టింది పేరు. అక్కడి వో ఆచార్యుడు చిన్న వయస్సులోనే ఖురాన్ భాష కారుడిగా మంచి పేరు తెచ్చుకొన్నాడు. ఖురానుకు ఒకటి కాదు రెండుకాదు ఏడు రకాల వ్యాఖ్యానం చెప్పి అందరిమన్ననలకీ పాత్రుడయ్యాడు. ఈ ఆచార్యుడికి రూమీని కలవాలనిపించింది. గొప్పజ్ఞానిగా, కర్మయోగిగా అందరూ ఆయన్ని పొగడుతున్నారు. కాబట్టి, మేమిద్దరం కలిస్తే ఖురానుకు మరోకొత్త భాష్యం చెప్పగలగుతాము అనుకొన్నాడు. వెంటనే కబురుపంపారు. 'అయ్యా' బాగ్దాద్‌నగరం వేంచేయండి' అని ఉత్తరం వ్రాశాడు. పది రోజులకి జవాబు వచ్చింది. 'నువ్వే ఇక్కడికి వచ్చి, నన్ను కలువవలసింది' అని రూమీ జవాబిచ్చాడు. వచ్చే ముందు వో చిన్న పని చేయమన్నాడు. 'వొత్తిని నీళ్ళలో, చమురులో ముంచి వెలిగించు. అప్పుడు ఏమయిందో చెప్పు', అని ఆదేశించాడు. మన బాగ్దాద్ ఆచార్యులవారు, 'ఓహో' ఇంతేనా, ఇదేమైనా బ్రహ్మ విద్యా!' అనుకొంటూ దూదితో వొత్తిని చేశాడు. ముందు నీళ్ళలో ముంచాడు. ఆ తర్వాత నూనెలో ముంచాడు. ఇహ వెలిగిద్దామనుకొని వెలిగించబోతే ఏముంది? టప, టపమంటుంది తప్ప వెలగదే, ఇదేమి వింత అనుకొంటూ, ఆ మాటనే జలాలుద్దిన్ రూమీకి తెలియజేశాడు. రూమీ ఏం అన్నాడో తెలుసా! 'నూనె, నీళ్ళలో తడిసిన వొత్తి ఎలా వెలుగదో, మూర్ఖుడు జ్ఞానిని దర్శించినా ఫలితం వుండదని రూమీ అన్నాడు. నా దర్శనం కోసం నువ్వు రావటం దండగ అని స్పష్టం చేశాడు. పాపం అంతటి గొప్ప ఆచార్యుల వారు గాలి తీసిన బెలూనులా చతికిలపడ్డాడు.

బుర్రకి పదును పెట్టే ఆచార్యుడికి సద్గురువు అంతుపట్టగలడా!

సద్గురువుల విశిష్ఠత తెలియజేసే మరో సంఘటన ఈజిప్టు దేశంలో జరిగింది అంటూ కేరావాలా ఇంకొక కథ చెప్పారు.

'జ్యూ ఎల్‌నూన్' అనే సద్గురువు నైలు నది సమీపంలో వుండేవాడు. దేశవిదేశాల నుంచి ఎందరోవచ్చి ఆయన దర్శనం చేసి తరించేవారు. జ్యూ ఎల్ పుట్టింది నిరుపేద మత్స్యకారుల ఇంటిలో. ఆయన ఆశ్రమంలో ఎందరో వుండేవారు. వారి అవసరాలు





చూడాలన్నా, ఆశ్రమాన్ని సాఫీగా నడపాలన్నా డబ్బు కావాలి కదా! మరి ఈ జ్యూఎల్ దగ్గర పదిపైసలు లేవే. ఎలాగా! ఈ ప్రశ్నకు సమాధానంగా అన్నట్లు, ఆ ప్రాంతపు ప్రముఖ వ్యాపారి, ఆశ్రమ నిర్వహణా బాధ్యతలు నేను చెపడ్తానంటూ ముందుకువచ్చాడు. సద్గురువు సరేనన్నాడు. వ్యాపారి వయస్సుకు చిన్నవాడైనా ఎగుమతి దిగుమతి వ్యాపారాలన్నీ భారీస్థాయిలో చేసేవాడు. సరుకుల రవాణాకి స్వంత నౌకలు కొనుకొన్నాడు. వ్యాపారం జోరుగా జరుగుతోంది. డబ్బుకి కొరత లేదు. భోగభాగ్యాల్లో తెలియాడుతున్నారు. ఒకరోజున పెద్ద తుఫాను వచ్చింది. అతని నౌకలన్నీ తుఫానులో చిక్కుకొని సముద్రంలో మునిగిపోయినాయి. ఒక్కసారి లక్షాధికారి కాస్తా భిక్షాధికారిగా మారాడు. నా దగ్గర డబ్బున్నది కాబట్టి ఇంతకాలం ఆశ్రమం ఖర్చు అంతా నేనే భరించాను. గురువుగారు ఒక్కసారి కూడా శెహభాష్ అనికూడా అనలేదు సరికదా, ఆ పని చేయలేదు, ఈ పని చేయలేదు అంటూ నా పనితనంలో వంకలు పెట్టుండేవాడు. ఇప్పుడు నా దగ్గర డబ్బు లేదు. నేను పైసా ఆశ్రమానికి ఇవ్వలేను. మరి ఆశ్రమం ఎలా నడుపుతారో చూస్తాను' అని మనసులోనే అనుకొన్నాడు. ఆ రాత్రి గురువు గారు కబురు పెట్టారు. వెంటనే వెళ్ళాడు. నైలునది ఒడ్డుకి వెళ్ళు. అక్కడి నుంచి తెల్ల బంకమట్టి తీసుకురా అని గురువు ఆదేశించారు. చెప్పిన ప్రకారం చేశాడు. సద్గురువు ఆ మట్టితో పెద్ద బాతు ఆకారంలో వజ్రాన్ని తయారు చేశారు. అంత పెద్ద వజ్రాన్ని ఎప్పుడూ చూడలేదేమో, వ్యాపారి నోరు వెళ్ళ బెట్టాడు. "ఈ వజ్రాన్ని నగల వ్యాపారులకి చూపించు. దీనికి వెల కట్టమను", అని సద్గురువు ఆదేశించారు. ఆ ప్రకారం, వజ్రాన్ని నగల వర్తకులకి చూపించాడు. ఈ వజ్రం ధర కోట్ల రూపాయల్లో వుంటుందని వర్తకులు చెప్పారు. ఈ వజ్రాన్ని అమ్మేస్తే నేను మళ్ళీ వ్యాపారం మొదలు పెట్టవచ్చు. గురువుగారి ఆశ్రమానికి ఎప్పటిలా సహాయపడవచ్చు అనుకొంటూ సద్గురువు సముఖానికి వచ్చాడు. అయితే ఆయన ఇచ్చిన కొత్త ఆదేశం వ్యాపారిని హతాశుడిని చేసింది. ఉన్నఫళంగా ఈ వజ్రాన్ని పగలగొట్టమని సద్గురువు ఆదేశించారు. వ్యాపారి తటపటాయించాడు.

'నే చెప్పిన ప్రకారం చేయి. ఏమాత్రం ఆలస్యం చేసినా నాకు నచ్చదని', సద్గురువు మళ్ళీ అనడంతో, పాపం, ఆ వ్యాపారి, ఆ వజ్రాన్ని పగలగొట్టి పిండి చేశాడు. సద్గురువు సంతోషించి, వ్యాపారికి జ్ఞానమార్గం బోధించారు.

దేముడిని చూపించమంటూ నువ్వు నా ఆశ్రమానికి వచ్చావు. అంతేకాని ఏదో నా మెప్పు పొందాలని నువ్వు రాలేదు. భగవదన్వేషణలో వున్న వాళ్ళకి డబ్బుతో పనేమీలేదు. అందుకనే నువ్వు ఏంచేసినా పట్టించుకోలేదు. బాగా పని చేస్తున్నావ్ ఆశ్రమం కోసం అని నలుగురితో అన్నాననుకో, నీ వీపు తట్టి మెచ్చుకొన్నాననుకో, గురువు గారి మెప్పుకు పాత్రుడినయ్యానన్న తృప్తి నీకు దొరుకుతుంది.

ఇదేనా నీవు కోరుకొనేది? సత్యాన్వేషణ నీలక్ష్య సాధనలో తోడ్పడాలనీ, నీ జీవితానికి సార్థకత తీసుకురావాలనీ అనుకొంటూవచ్చాను. నీలో పరిపక్వత కనిపించగానే, నిన్ను నీ గమ్యానికి చేరుద్దామనుకొన్నాను అని, జ్యూ ఎల్ సద్గురువు చెప్పారు. ఆ వ్యాపారికి తనతప్పు తెలిసివచ్చింది. సద్గురువు పై మరింత గురికుదిరింది.

•••

గురుప్రసాద్ నాటి రెండు సంఘటనలని శ్యామ్ కేరావాలా సతీమణి రోషన్ కేరావాలా చెప్పారు. మొదటి సంఘటనలో ప్రధానపాత్రధారిణి బాబా సోదరి మణి. అయితే, రెండవ సంఘటన పూనా నగర క్రైస్తవ కళాశాల విద్యార్థుల చుట్టూ తిరుగుతుంది.

గురుప్రసాద్‌లో పెద్ద తోట వుంది. ఆ తోటలో ఎన్నో అందమైన ప్రతిమలున్నాయి. కొన్ని బొమ్మలు నీళ్ళు వెదజల్లితే, మరికొన్ని ప్రతిమలు నీళ్ళ మధ్య కనిపించేవి. పక్షులు ఆ నీళ్ళని తాగుతుండేవి. గురుప్రసాద్ వరండాలో నుంచుంటే, ఈ బొమ్మలు కనిపించేవి. వోరోజు మధ్యాహ్నం, బాబా వారు వరండాలో నిలబడితే మణి అక్కడికివచ్చి, ఏం చూస్తున్నావ్ బాబా అని అడిగింది. ఎదురుగా వున్న బొమ్మ దగ్గర నీళ్ళున్నాయా అని చూస్తున్నానన్నారు బాబా. అక్కడ నీళ్ళున్నాయో లేదో చూసిరాకుడదూ అని అడిగారు. చెల్లెలు ఠపీమని బదులిచ్చింది. అక్కడ నీళ్ళు ఎప్పుడూ వుంటాయి బాబా అన్నది. ‘నిజంగానే’, అని మళ్ళీ బాబా ప్రశ్నించారు. వెళ్ళి చూసిరా అన్నారు. సరేనంటూ మణి ఆ ప్రతిమ దగ్గరకి వెళ్ళింది. అక్కడ వొక్క నీటి బొట్టు లేదు. పొరపాటైపోయిందేనని నాలుక కరుచుకొంది మణి.

‘మణీ! నేను నీకు అన్ననేకావచ్చు. నేను దేముడినని కూడా మరచిపోకు”, అని బాబా అంటూంటే, పాపం మణి మోహం చిన్న బుచ్చుకొంది.

•••

మళ్ళీ జన్మలో మణి సద్గురువుగా పుడతుందని బాబా అన్నారని భావూ అంటారు. మణి చనిపోయినప్పుడు దిగువ మెహెరాబాద్‌లో హిందూ స్మశానవాటికలో హిందువుల పద్ధతిల్లోనే దహన సంస్కారాలు జరిగాయి.

ఈ సమయంలో చితిపైనుండి ఎగిసిపడే మంటల్ని చూసి ఆ దారినపోయే కొందరు సాధువులు ఆ ప్రాంతానికి దగ్గరగా వచ్చారు. వాళ్ళకి మణి ఎవరో తెలీదు. ఈమె ఎవరో సామాన్యురాలుకాదు. భగవంతుడికి చేరువైన మనిషి అని వారన్నారు. మీకు ఎందుకు అలా అనిపించిందీ అని అడిగితే, వాళ్ళేమన్నారో తెలుసా! మాకు చితిపై నుండి ఎర్రమంటలు కనబడలేదు. ఎంతో దూరాన్నుంచి కూడా నీలి మంటలు కనిపించాయి.





ఎంతో గొప్ప ఉన్నత ఆత్మలైతేనే అలా నీలిమంటలు వస్తాయి. అందుకనే ఆ మహనీయురాలికి నమస్కరిద్దామని ఇక్కడకు వచ్చాము అని చెప్పారు. ఈ కథ మండలిలో బాగా పరిచయమున్న వో ప్రొఫెసరుగారు చెప్పారు. బాబా అంటే నమ్మకం లేకుండా బాబా దర్శనానికి వెళ్ళి ఆయన వో పదిహేను రోజులు బాబాతోనే వుండి పోయానని తన గురించి చెప్పాడాయన.

•••

**ఇప్పుడు రోషన్ కేరావాలా చెప్పిన రెండోకథ**

క్రైస్తవుల్లో సెవెంత్‌డే ఎడ్వింటిస్టులని వున్నారు. ఈ తెగ కాలేజీపిల్లలు బాబాను దర్శించడానికి వచ్చారు. మిమ్మల్ని అందరూ బుద్ధ భగవానుడని కీర్తిస్తున్నారు. అందుకనే మీ దర్శనం కోసం వచ్చామని చెప్పారు.

మీ మనస్సులో ప్రశ్నలు వుంటే అడగండి జవాబిస్తాను అని బాబా అన్నారు.

**విద్యార్థులు:** “నిజమైన జ్ఞానం ఏమిటి బాబా?”

**బాబా** : ఇది నేను విడమరిచి చెప్పినా మీకు అంతుబట్టదు. మీ శక్తికి మించింది.

**విద్యార్థులు:** ఫరవాలేదు బాబా! అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తాము.

**బాబా** : అయితే వొక పని చేయండి. గది బయటికి వెళ్ళి, ఏం కనిపిస్తోందో చూసి రండి.

**విద్యార్థులు:** (బయటికి వెళ్ళి తిరిగి వచ్చాక) ఎదురుగా పూలతోటవుంది. ప్రక్కనే చిన్న నది ప్రవహిస్తోంది. ఎన్నో పక్షులున్నాయి.

**బాబా** : అంతేనా! ఇంకేమీ లేవా?

**విద్యార్థులు:** అంతే బాబా! ఇంకేమీ కనబడలేదు.

**బాబా** : చూశారా! మీ కళ్ళకి కనపడ్తున్నదే మీరు చూశారు. ఆ పూరితోట అవతల ఏముందో, ఆ నది దాటాక ఏముందో మీకు కనపడలేదు. నిజమైన జ్ఞానం కూడా అంతే. మీ కళ్ళకు కనపడదు. మీ మేదస్సుకి అందదు. ఎందుకో తెలుసా?

**నిజమైన జ్ఞానమే భగవంతుడు కాబట్టి.**

# అవతార్ మెహెర్‌బాబా పాలకొండ కేంద్రం

మెహెర్‌బాబా పాలకొండ కేంద్రం 14వ వార్షికోత్సవము, ప్రేమిక సహవాస్ 9.11.2008 ఆదివారం స్థానిక అవతార్ మెహెర్‌బాబా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు డి. సింహాచలం, అధ్యక్షులు, టి. మన్మధరావు, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీటి. శోభనా చలపతిరావు, శ్రీకాకుళం, డా॥ టి.పి.గాంధీ, ముఖ్య అతిథిగాను శ్రీ కె.మెహెర్ వెంకటేశ్వరరావు (వెంకట్) మెహెర్ శ్రీ వి.సుందరి, మెహెర్ విద్యా విహార్, శ్రీకాకుళం తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

# ఆహ్వానం

శ్రీమతి సుగుణ & శ్రీ పెణుజూరు బలరామయ్య డెవలప్‌మెంట్ ఆఫీసర్, న్యూ ఇండియా అష్యూరెన్స్ కం.లి. హిందూపురం (98662 27679) 24.10.2008న అనంతపురం కళ్యాణదుర్గ రోడ్ దివ్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెనుక క్రొత్తగా నిర్మించుకున్న “మెహెర్ మంజిల్” గృహప్రవేశం చేస్తునట్లు ఆహ్వానం పంపారు.

## మెహెర్‌బాద్‌లో మెహెరుని ఛాయాచిత్ర ప్రదర్శన

ఎగువ మెహెర్‌బాద్‌లో బాబాసమాధి దగ్గర్లో వున్న బాబా మ్యూజియం, వాటర్ ట్యాంక్ మొదటి అంతస్థులో, అంటే లైబ్రరీ గదికి పైభాగాన, శ్రీ గోకర్ణం శ్రీవాత్సవ ఆధ్వర్యంలో మెహెర్‌బాబా ఛాయాచిత్ర ప్రదర్శన నొకదాన్ని క్రొత్తగా ఏర్పాటు చేశారు. అక్టోబర్ 8న భావూజీ ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. రానున్న రోజుల్లో మరింత సమాచారం అందించే వీలున్న ఈ ఎగ్జిబిషన్ ఈ దఫా మీరు మెహెరాబాద్ వెళ్తే తప్పక సందర్శించండి!!

## విజ్ఞప్తి

మీరు ఇటీవల చదివిన, బాబా సాహిత్యంలోని ఏదేని ఒకటి/రెండు అంశాలు మీకు నచ్చితే, ఆ అంశాలు బాబా ప్రేమికులందరికీ ఆసక్తికల్గించేదిలాగా వుంటే, ఆ సాహిత్యం ఇంగ్లీషులో వున్నాసరే- యధాతథంగా జిరాక్స్ ప్రతులు మాకు పంపండి!! మీ పేరున పలువురు పాఠకులకు అందజేసే ప్రయత్నం చేద్దాం!!

ఆ ప్రతులు మాకు పంపేముందు ఇంగ్లీషు మాలంకు సంబంధించిన సమాచారం క్లుప్తంగా తెలియజేయ్యాల్సింది. - ఎడిటర్





## ఎరుపు/ పచ్చని అడ్రస్సులు

- Subscription Dues వున్న పాఠకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

- అలాగే జీవిత సభ్యత్వం మొదటి దఫాగా రూ. 500/- మాత్రం చెల్లించిన వారి సంఖ్య నూరుకు పైగా చేరింది. వీరు తమ రెండవ విడత రూ.500/- ఫిబ్రవరి 09 లోగా పంపవలెనని మనవి.

- 2008 డిశంబర్, జనవరి సంచికలలో Subscription Dues గలవారికి ఎరుపురంగు అడ్రస్సు స్లిప్పులు, LB Group వారికి ఆకుపచ్చ అడ్రస్సు స్లిప్పులతో సంబంధిత పాఠకుల దృష్టిని ఆకర్షించేలా పంపుతున్నాం. దయచేసి పత్రికా యాజమాన్యంతో సహకరించగలరు.

ఐనా, ఎటుఎంటి కబురు అందనిపక్షంలో, స్పందించని పెద్దలకు, ఫిబ్రవరి 09 నుండి సంచికలు నిలుపుదలచేయాలని ప్రతిపాదించడమైనది!!

# యస్.యం.ఎస్.

యస్.యం.యస్. గ్రూపులో మీరూ సభ్యులుకండి!!

మెహెర్‌బాబా సమాచారం అందించండి!!

అలాగే, మెహెరుని సమాచారం అందుకోండి!

ఇందుకు మీరు చెయ్యాల్సిందల్లా కేవలం మీ మొబైల్ ఫోన్‌లో మెసెజ్ సెంటర్ కెళ్ళండి.

JOIN అని Capital letters లో రాసి Single Space ఇచ్చి JAIMEHERBABA అని Capital lettersలో ఎలాంటి Space లేకుండా రాయండి.

ఆ తర్వాత sent నొక్కి, Phone number ఇయ్యాల్సినచోట 567678 రాయండి.

అంతే, JAIMEHERBABA- SMS గ్రూపులో సభ్యత్వం మీకు లభించినట్లే.

ఇకపై మెహెర్‌బాబా సమాచారం - నిరంతరం మీకు అందుతుంటుంది.

## మెహెరస్థాన్ కొవ్వూరులో 104వ సహవాస్

09-11-2008 రెండవ ఆదివారము మెహెర్‌స్తాన్ కొవ్వూరులో 104వ సహవాస్ కార్యక్రమము అవతార్ మెహెర్‌బాబా తాడేపల్లిగూడెం సెంటరు (డి.ఎస్.చెరువువద్ద నున్న) వారి సహకారముతో జరుపుతున్నట్లు ఆహ్వానం అందినది.



# కరుణ బాంధవ

- చౌదరి శ్రీ ముక్కపాటి.

కందము చుక్కల "రేడుని" వెలుగువు
చక్కని పూవిలు దొరవవు జగమున గ్రూడన్
చొక్కపు "నీ" గుణ జాలము
అక్కట! చుక్కలగణితము "అజున"కు రాదే? ॥3॥

తాత్పర్యము బాబా! ఆకాశవీధిలో నిండు పున్నమి జాబిలి వెలుగువు
"నీవు" జగమున జూడగ పంచబాణుని (మన్మధుని)తో
ధీటైన అందగాడవు. అందమైన నీ గుణజాలములను చుక్కల
(సముదాయములను) గణనము జేయుట, ఆ బ్రహ్మదేవునకు
సహితము చేతకాదట! (ఎవరికిని చేతకాదని భావము) ॥3॥

కందము మా జీవము "నీ" వందును
రాజీలోచన! అఘముల రయమునంబాపన్
"తేజీ" నెక్కియు రావదె!
"లేడీ" తనమును దునుము జితేంద్రియ "బాబా"! ॥4॥

తాత్పర్యము మా జీవమే నీవై వున్నావు. పద్మనయనములవాడ!
మా పాపములను శ్రీఘ్రముగా హరింపజేయుము. ఈ
జగమేమాయ! నా వలపు "వైరాగ్య కీలుగుఱ్ఱము" నెక్కి
వచ్చి, మా మాయదేహములయందు దాగి యున్న
ఆరుగురి శత్రువులను (కామ, కోథ,మోహ, లోభ, మద
మాత్సర్యములను) జితేంద్రియ "బాబా"! చంపివేసి మా "లేడీ"
తనమును బాపుము.





# నవజీవనము

-ఎమ్. శివనాగేశ్వరి ప్రసాద్, హైదరాబాద్

ప॥ నవజీవనమున ఖోజాగూడాలో
మానవాళికొరకై మెహెరుబాబా
మనోనాశనమును గావించి జయము పొందెను
మేహెరుబాబా మేహెరుబాబా మేహెరుబాబా మేహరుబాబా (2) ॥నవ॥

చ. 1 అన్ని మతముల చిహ్నములతో
అన్ని మతముల ప్రార్థనలు చేయించి
కర్మకాండలను కడిగేసే ఆధ్యాత్మికమగు
కార్యక్రమమును పూర్తిచేసెను ॥నవ॥

చ. 2. మనో బుద్ధులను మానవుడెన్నడు
తనకు తానుగ దదిలించు కొనలేడు
సద్గురువును గాని అవతారుడనుగాని
ఆశ్రయించ వలెనని సందేశమిచ్చెను. ॥నవ॥

చ. 3. మానవులకు మనోనాశనము చేయుటకై
మానవులను మాదవులుగ మార్చుటకై
తనకు అవసరము లేకపోయినా
నిరాకారుడు సాకారుడుగ అవతరించెను. ॥నవ॥

చ. 4. ప్రేమతో విధేయతతో సర్వార్పణతో
నిరతము ఆతని స్మరణలో గడుపుచు
మనకొరకై ఏచెంచిన మెహెరుబాబను
మరువకుండగ జీవించుదాము ॥నవ॥

# జీవిత సభ్యత్వం

## 2008 అక్టోబర్- నవంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.10.2008 | ఎన్.లింగం | రు. 180.00 |
| 2. | 00.10.2008 | సి.హెచ్.మస్తాన్ రావ్, చిలుకలూరిపేట | రు. 1000.00 |
| 3. | 00.10.2008 | పడాల రత్నకూమారి , గొల్లప్రోలు, తు.గో. | రు. 500.00 |
| 3. | 00.11.2008 | D.విశ్వనాథ్, హైదరాబాద్ | రు. 1000.00 |
| 4. | 00.11.2008 | సి. తారకేశ్వరరావు, భువనేశ్వర్ | రు. 500.00 |
| 5. | 00.11.2008 | వి. రాజ్‌కుమార్, అనంతపురం | రు. 1000.00 |
| 6 | 00.11.2008 | సుంకు కృష్ణమూర్తి, అనంతపురం | రు. 1000.00 |
| 7 | 00.11.2008 | సంతోష్ సిరామిక్స్, C/o సుంకు కృష్ణమూర్తి | రు. 1000.00 |
| 8 | 00.11.2008 | పి. కృష్ణ వెంకట రమణ, విశాఖపట్నం | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 7,180.00** |

## విరాళాలు- జమలు

పత్రికా నిర్వహణలో భాగంగా, జీవిత సభ్యుల పద్దుకింద శ్రీమతి మల్లాది శారద రూ.10,000/- అక్టోబర్ మాసంలో అందజేశారు. కాగా, జీవిత సభ్యులు చెల్లించగా జమయిన మరో రు. 10,000/- జతపరిచి మొత్తం రు. 20,000/- మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నందు ఫిక్స్‌డ్ డిపాజిట్ 33 నెలలకుగాను 10.50% చొప్పున జమ చేయడమైంది.

## జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# డా॥ పి.రామచంద్రన్ గారి 20వ వర్ధంతి

విశాఖపట్నంలో కళాభారతి ఆడిటోరియంలో 28.09.08న ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి మ॥ 1.30 ని॥లవరకు డా॥ పి. రామచంద్రన్‌గారి 20వ వర్ధంతి సందర్భంగా అవతార్ మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా "మెహెర్ సుమధుర గీతాలు" పాటలు పుస్తకాన్ని మెహెరాబాద్ నుండి వచ్చిన సో॥ వాడ్రేవు రామారావుగారు విడుదల చేసారు. ఆడియో సి.డిని సో॥ యం.వి.కామయ్యశెట్టిగారు, శ్రీకాకుళం ఆవిష్కరించారు.

శ్రీ వై.సూర్యం, శ్రీ సి.వై. చింతామణి, శ్రీ ఐ.వి.సన్యాసిరాజు, శ్రీ డి. శ్రీనివాసరావు బృందం చక్కగా సంకీర్తన చేసారు. కామేశ్వరరావు మాస్టారు ఆధ్వర్యంలో చి॥ కాంతి ప్రవల్లిక, చక్కటి నృత్యప్రదర్శన ప్రదర్శించారు. సో॥ శ్రీపనసన్న, బాబాపై ప్రసంగించారు. శ్రీనుబాబు ఆధ్వర్యంలో చెన్నైయ్‌లో జరిగిన ప్రేమిక సహవాస్‌లో పాడిన భజరే ప్రభు మెహెరమ్ "మెహెర్ దర్శనం" నాటికలోని బాబా పుట్టిన రోజు వేడుకలు మరియు మెహెర్‌బాబా వారి 1954లో జరిగిన అమెరికా పర్యటన విశేషాలు వీడియోఫిల్మ్‌లో చూపించాము. డా॥ పి.రామచంద్రన్ గారి సన్నిహితులైన, బాబా ప్రేమికులకు, బాబా మోమెంటోలు, ప్రేమతో డా॥ పి. నికుంజ్, పి.సుధాకిరణ్ మరియు కుటుంబసభ్యులు అందచేసారు. శ్రీ కె. వెంకటరావు (హైదరాబాద్) కార్యనిర్వహణ బాధ్యతను చక్కగా నిర్వహించారు.

డా॥ పి.నికుంజ్ వందన సమర్పణతో సహవాస్ ముగించారు. ప్రార్థనలు, శ్రీ ఆర్.రాధాకృష్ణ మరియు కె.పల్లవరాజు చేసారు. శ్రీ డి.శ్రీనివాసరావు హారతి పాడారు.

ఈ ప్రేమిక సహవాస్‌లో సుమారు 500 పైన ప్రేమికులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఆనందించారు. అని డా॥ పి.నికుంజ్ తెలిపారు.

# చల్లపల్లిలో ఏకనామం

అవతార్ మెహెర్‌బాబా చల్లపల్లి సెంటరులో 'హరే మెహెర్' ఏకానామం కార్యక్రమం 16.11.2008 ఆదివారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 6 గంటల వరకు చుండూరి నాగేశ్వరరావు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మల్లిక్ (కాకినాడ) శ్రీ యమ్.కేశవరావు (ఎన్.ఆర్.టి) పాల్గొంటున్నారని తెలిపారు.